నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం | 22 జులై 2025 | పేజీలు 8





# నాణ్యమైన విద్యుత్తు కూటమి లక్ష్యం



## జగన్‌రెడ్డి పాలనలో జిల్లాకు చేసిందేమీ లేదు

**వెలుగొండతో పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేస్తాం**

**ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం**

**అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన**

**'సుపరిపాలనలో తొలి అడుగు' మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి**


గిద్దలూరు, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టు సస్యశ్యామలం, మార్కాపురం జిల్లా చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గిద్దలూరు మండలంలోని గడిగోటలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు'లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమకు ఏ మాత్రం న్యాయం చేయలేదని విమర్శించారు. అభివృద్ధి పేరుతో ఎడారి పరిస్థితి మాత్రమేనని, కూటమి ప్రభుత్వం బనకచర్ల

మిగతా 6లో

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు, రైతులకు 9 గంటల విద్యుత్తు అందించడంతో పాటు సమస్యల పరిష్కారమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని వెంకటేశ్వరకాలనీలో రూ.4.50 కోట్లతో నిర్మించిన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం, మంగమూరు రోడ్డు జంక్షన్‌లో రూ.11 కోట్లతో నిర్మించునున్న వివిధ విద్యుత్తు పనులకు భూమిపూజ, భాగ్యనగర్‌లో రూ.4.50 కోట్లతో నూతనంగా నిర్మించునున్న సబ్‌స్టేషన్‌కు సోమవారం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి.ఎన్.విజయ్‌కుమార్‌లతో కలసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ

మిగతా 6లో





**రూ.20 కోట్లతో విద్యుత్తు సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు**

**వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు**

**సబ్‌స్టేషన్ల నిర్మాణంతో నగర ప్రజలకు ఎంతో ఉపయుక్తం**

**మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్, కలెక్టర్ అన్సారియా**





## గడువులోగా పరిష్కారం చూపాలి: కలెక్టర్

8 లో...

## లిక్కర్ స్కాంలో ఎంతటి వారైనా చర్యలు తప్పవు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఒంగోలులో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 36, 46 డివిజన్లలో ఇంటింటికీ వెళ్లిన మంత్రి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజలను మోసం చేసి, వారి ప్రాణాలు గాల్లో కలిసేలా చేశారని విమర్శించారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా పెద్ద మొత్తంలో ప్రజా ధనాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. లిక్కర్ స్కాం దోషులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నష్టం కలిగించిన బాధ్యులందరికీ తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం కేసులో సూత్రధారులు, పాత్రధారులు ఎవరూ కూడా తప్పించుకోలేరని వివరించారు. వ్యాపార, పారిశ్రామిక సంస్థల అవసరాల కోసమే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను బిగించేది లేదని తేల్చి చెప్పారు. స్మార్ట్ మీటర్ బిగింపుతో అధిక బిల్లులు వస్తున్నాయనే ప్రచారాన్ని కొట్టిపారేశారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, స్మార్ట్ మీటర్ల వినియోగంలో ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వం బాధ్యత తీసుకుని పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

మిగతా 6లో



**నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**జగన్ అండ్ కో బ్యాచ్ విషయంలో చట్టం తన పని తాను చేస్తుంది**

**'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**ఇంటింటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరించిన ఎమ్మెల్యేలు జనార్ధన్, బిఎన్**

## జోరువానలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే బిఎన్

**రాపర్ల, మెట్టువారిపాలెం గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు'**

**అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నియోజకవర్గంలో ఎక్కువమందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఘనత తమదని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలిపారు గ్రామాలలోని ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం రాపర్ల, మెట్టువారిపాలెం గ్రామంలో 1.60 కోటి అరవై లక్షల రూపాయలతో కనపర్తి ఆర్అండ్‌బి టి.అగ్రహారం రోడ్డు నుంచి రాపర్ల రైల్వే స్టేషన్ వరకు తారు రోడ్డు నిర్మాణానికి

మిగతా 6లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## బ్యాడ్మింటన్ క్రీడల్లో సత్తాచాటిన శిక్షరం రామకృష్ణ

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయిలో బ్యాట్మెంటన్ పోటీలలో ఎన్నో విజయాలను కైవసం చేసుకుని సత్తా చాటాడు శిఖరం రామకృష్ణ. బాపట్ల బీమా వారి పాలెం స్థానికుడు శిఖరం శ్రీనివాసరావు కుమారుడు శిఖరం రామకృష్ణ ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19,20 రెండు రోజులు జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అండర్ 15 విభాగంలో డబుల్ సింగిల్స్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. విజేతగా నిలిచిన రామకృష్ణ కు బహుమతి ప్రధానం చేశారు అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావు, సతీష్, రాము, కోచ్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిఖరం శ్రీనివాసరావు బంధుమిత్రులు రామకృష్ణ మరిన్ని పోటీలలో పాల్గొని బాపట్ల కీర్తిని జ్వలింప చేస్తూ రాష్ట్రస్థాయిలో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎన్‌సిసి క్యాడెట్లు క్రమశిక్షణ కలిగి ఉండాలి



నగరం, మేజర్‌న్యూస్: ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణతోపాటు ఐకమత్యం కలిగి ఉంటూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని తెనాలి 22 ఆంధ్ర బెటాలియన్ కల్నల్ ఎ. ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లకు బి, సి సర్టిఫికెట్లు అందజేశారు. కల్నల్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ క్యాడెట్లకు రిజర్వేషన్ ఉన్నందున ఆయా రంగాల్లో మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు నూరు శాతం ఉత్తీర్ణత సాధించటం గర్వంగా ఉందంటూ క్యాడెట్లను అభినందించారు. బి సర్టిఫికెట్ 16 మంది, సి సర్టిఫికెట్ 10 మంది పొందగా వారికి కల్నల్ ఎ. ఉదయ్‌కుమార్, గురుదీప్‌సింగ్‌లు అందజేశారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి క్యాడెట్లను అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కమిటీలో నగరం మండలానికి స్థానం





నగరం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా కమిటీలో స్థానిక మండల నాయకులకు స్థానం లభించింది. కొలగాని సునీత బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగాను, కోటపాటి వెంకట శివరామకోటేశ్వరరావు జిల్లా కార్యదర్శిగా ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షులు కొండముది బంగారుబాబు జారీ చేసిన నియామక పత్రాలు సోమవారం వీరు అందుకున్నారు. వీరి నియామకంపట్ల స్థానిక మండల బీజేపీ అధ్యక్షులు జుజ్జువరపు సురేష్ హర్షం వ్యక్తంచేస్తూ, పార్టీని బలోపేతం చేసి జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు.

## మణికేశ్వరంలో 'సుపరిపాలన తొలి అడుగు'



అద్దంకి మేజర్ న్యూస్. మండలంలోని మణికేశ్వరం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా నేతృత్వంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులు పలువురు ఇంటి నివేశ స్థలాల కేటాయింపు సమస్యను నేతల దృష్టికి తీసుకురాగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్ త్వరలో భూసేకరణ పనులు పూర్తి చేసి నివేశ స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారని స్థానిక తెదేపా నేతలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బడావలి, మీరావలి, ఈసు, మౌలాలి, ఆదినారాయణ, మాథ్యూస్, సుధాకర్ రెడ్డి, రవి, మహేష్ , రవీంద్ర,ప్రసాద్, అనీల్, తిమోతి, కాలేషా, శ్రీను, ఫకీర్,శివ, వెంకట్రావు, జాన్, యమాను తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ నిర్వహించిన కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: సమస్యల పరిష్కారం కొరకు వచ్చే బాధితులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. మా సమస్యలు పరిష్కరించండి అంటూ జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన అర్జీదారులు కలెక్టర్ ను వేడుకున్నారు. 191 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని ఆయా శాఖల అధికారులకు పురమాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. మిగిలిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ పరిధిలోకి దస్త్రాలన్నింటిని తీసుకురావాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఉన్న దస్త్రాలు, గతంలో ఉన్న దస్త్రాలన్నింటినీ ఏ ఐ లో ఉంచాలన్నారు. వారంలో ఒక లక్ష ఫైల్స్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పి4 అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పరిశీలనకు వెళ్లే సమయంలో గ్రామ కమిటీలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. అర్హులైన బంగారు కుటుంబాలు, మార్గదర్శిలు సరైన వారేనా, నీడ్ బేస్డ్ సర్వే సక్రమంగా జరుగుతుందా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని తొలగించాలని ఆదేశించారు. పి4 విధానంలో సవరణ ప్రక్రియకు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సూర్య ఘర్, స్వచ్ఛతాహి కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్ పింఛన్ భరోసా పింఛన్ పథకం నగదు పంపిణీకి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెపటైటిస్ బి, సి నివారణకు వ్యాక్సిన్



అద్దంకి, మేజర్‌న్యూస్: అధిక సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు పురుషులకు హెపటైటిస్ బి–సీ పరీక్షలు నిర్వహించిన టువంటి వారిలో నెగిటివ్ వచ్చినవారికి వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ వ్యాక్సిన్ కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా వారి యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలని అద్దంకి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ అవుట్ రిచ్ వర్కర్ టి దుర్గా భవాని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం (దిషా ), ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పసుమర్తిపాలెంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఏఎన్ఎం జె రాద్దమ్మ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఔట్ రిచ్ వర్కర్ మాట్లాడుతూ హైపటైట్స్ బి సి పరీక్షలు నిర్వహించిన వారిలో ఎవరికైనా నెగటివ్ వచ్చిన వారికి వారి గృహాల వద్ద వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పాజిటివ్ వచ్చిన వారికి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకి పంపించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ పరీక్షలు అందరూ తప్పనిసరిగా చేపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేసినట్లయితే రాబోవు రోజుల్లో వారిపై తీవ్ర దుష్పరిణామాలు చూపిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ పిఇ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకారం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతైనా అవసరం ఉందని మండల విద్యాశాఖ అధికారి జి.శేషగోపాలం అన్నారు. నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వపు విద్యార్థులు రిటైర్డ్ జిల్లా సోషల్ హెల్పర్ అధికారి తాతా వెంకటే శ్వర రావు, మరియు మాజీ సైనిక ఉద్యోగి తాతా నాగేశ్వరరావు కలిసి సోమవారం పాఠశాలకు ఒక టీవీ మరియు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ప్లేట్లు బహుకరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులమైన మేము పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిం చడం ఆనందం కలిగించిందన్నారు. మరియు పాఠశాలలో చదివిన రోజులు గుర్తుకొచ్చాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఎంఈఓ శేషగోపాలం మాట్లాడుతూ ఆగస్టు 4వ తేదీ నుండి జరిగే ఫార్మేటివ్ వన్ పరీక్షలకు విద్యార్థులు అందరినీ అన్ని సామర్థ్యాలు సాధి ంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చుక్కా బాబయ్య, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జి. రజిని, ఉపాధ్యాయురాలు షేక్ ఆరిఫ్ న్నిసా, పాల్గొన్నారు. పాఠశాల తరఫున దాతలకు అభినందనలు తెలిపారు.

## మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా అంకబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు భట్టిప్రోలు మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా వాకా అంకబాబు ను అధికారికంగా నియమించారు. పార్టీ కోసం పనిచేసిన తనకు ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమించడం చాలా ఆనందంగా ఉందని అంకబాబు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి తనకు పదవిని అలంకరించిన అశోక్ బాబు ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని,తనకు పదవిని అలంకరించి తనపై మరింత బాధ్యతను పెంచారని అంకాబాబు తెలిపారు. అశోక్ బాబు తో పాటు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు,రాష్ట్ర ఆర్టిఐ విభాగం ప్రధాన కార్యదర్శి గోవర్ధనగిరి వెంకట సీతా మల్లేశ్వర వరప్రసాద్ (పెదబుజ్జి),సూరేపల్లి గ్రామ సర్పంచ్ మోర్ల సత్యనారాయణ, భట్టిప్రోలు పట్టణ అధ్యక్షులు కుందేటి రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మోర్ల కోటయ్య మరియు వివిధ హోదాలో పదవులు ఉన్న నాయకులు అంకబాబు ను దుశ్శాలవాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## నన్ను పార్టీకి దూరం చేయాలని నాపై అసత్య ఆరోపణలు

### - కొండేపు శ్రీనివాసరావు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నన్ను తెలుగుదేశం పార్టీ నుండి దూరం చేయాలని నీశపు ఆలోచనలతో పార్టీలో ఎదగనివ్వకుండా నాపై బురదజలుతూ నిజాంపట్నంలోని కొంతమంది టిడిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తు న్నారని నిజాంపట్నం పంచాయతీ ముంద్రేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండేపు శ్రీనివాసరావు ఆరోపిం చారు. ఈ సందర్భంగా నిజాంపట్నంలోని విలేకరులతో మాట్లాడుతూ 35 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ రాజకీయం చేసి సర్పంచ్ గా మరియు నీటి సంఘాల అధ్యక్షులుగా మరెన్నో పదవులు పొంది సేవలందించి ఏనాడు పార్టీకి మచ్చ తీసుకురాలేదన్నారు. అలాంటి నన్ను నిజాంపట్నంలో కొంతమంది టిడిపి నా యకులు వారి ఎదుగుదల కోసం నన్ను పార్టీకి దూరం చేయాలని దురుద్దే శంతో పార్టీ అధిష్టానానికి నాపై తప్పుడు సమాచారాన్ని అందిస్తూ నాకు పదవులు రాకుండా అడ్డుకు ంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్ష నాయ కులు అధికారంలో ఉన్న సమయంలో నాకు పదవులు, డబ్బులు ఆసి చూపిన లొంగలేదని నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టినప్పటికీ పార్టీ మారలేదన్నారు. నా పిల్లల చదు వు కోసం, కేసుల కొరకు తెనాలి వెళ్లి జీవిస్తున్న నే తప్ప మరొక మార్గం లేదన్నారు అయినప్పటికీ పార్టీ కార్యక్రమా లలో పాల్గొంటున్నానని చెప్పారు. పార్టీ కోసం నా ఆస్తులు పోగొట్టుకున్నానే తప్ప ఎన్నడూ ఎవరిని ఒక్క రూపాయి ఆశించలేదని కలత చెందాడు. నాకు పదవుల మీద ఆశలే దని పదవులు వచ్చినా రాకున్నా నేను బ్రతికినం త కాలం టిడిపి పార్టీలోనే ఉంటూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు తన వంతు పా ర్టీ కోసం సేవలందిస్తానని కొండెపు శ్రీనివాసరావు అన్నారు.

## మహిళల జీవనోపాధుల పెంపునకు ప్రభుత్వం కృషి: ఎంపిడివో



అద్దంకి, మేజర్‌న్యూస్:మహిళాసాధికారత సాధించేందుకు, జీవనోపాధులు పెంపొందించుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషిచేస్తుందని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. అద్దంకి పట్టణం కొత్తపేటలో ఈ ఏడాది ఏప్రిల్ 7వ తేదీ నుంచి శిక్షణ పొందుతున్న మహిళలు సోమవారం ఎంపీడీవో బి సింగయ్యను కలిశారు. తమకు కేటాయించిన శిక్షణా కాలం పూర్తి అయిందని, తక్షణం కుట్టుమిషన్ అందించాలని కోరారు. దీనికి ఎంపీడీవో స్పందించి మాట్లాడారు. కేవలం కుట్టుమిషన్ శిక్షణతో సరిపోదని, తరువాత ఏం చేయాలి అనే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. కుట్టుమిషన్ ఇవ్వడం తోపాటు ఉపాధి అవకాశాలు, జీవనోపాధి మెరుగుపరుచుకొనేందుకు రుణాలు మంజూరుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన మహిళలు మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలన్నారు.

## హార్మోన్స్ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన సదస్సు

పంగులూరు, మేజర్‌న్యూస్: సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా హార్మోన్ సంబంధిత సమస్యలను దూరం కావచ్చని ఉపాస్ హాస్పిటల్ ఎండోక్రైనాలజీ డాక్టర్ వి.విజయవర్ధన్ అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాస్ హాస్పిటల్స్, ఒంగోలు వారి సహకారంతో 9 మరియు 10వ తరగతి విద్యార్థినులకు హార్మోన్స్ సంబంధిత ప్రభావం వల్ల వచ్చే వ్యాధుల గురించి ఎండోక్రైనాలజీ విభాగం వైద్య నిపుణులు డాక్టర్ వి.విజయవర్ధన్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు తమకున్న ఆరోగ్య సమస్యల గురించి అడిగిన ప్రశ్నలకు డాక్టర్ వి.విజయవర్ధన్ చక్కగా సమాధానాలు తెలిపారు. వారికున్న విలువైన సమయాన్ని హైస్కూల్ విద్యార్థినులకు కేటాయించి హార్మోన్ సమస్యలపై అవగాహన కలిగించినందుకు పంగులూరు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, జడ్పిటిసి రాయిని ప్రమీల, విద్యార్థినులు ఉపాస్ హాస్పిటల్స్ యాజమాన్యానికి కృతఘ్నతలు తెలియజేశారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని సి.నాగులవరం, పెదరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డెంగ్యూ నివారణ జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మలేరియా అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో రహదారుల వెంబడి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు అధికంగా ఉంటాయని దోమకాటు వలన డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వస్తాయని మురుగునీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని అదేవిధంగా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే రక్తపరీక్ష చేయించుకుని తగుజాగ్రత్తలు తీసుకోవాలని డెంగ్యూ నివారణపై ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించాలని డెంగ్యూ నివారణకు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.డేవిడ్, మెడికల్ అధికారులు రామాంజనేయులు, ప్రసాద్ రెడ్డి, వైద్యఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర కార్యదర్శులను సన్మానించిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన కేవీ రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావులను సోమవారం నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్, మహేష్, నరసింహారావులు పూలమాలవేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.

# చీమకుర్తి విశాల సహకార సంఘం చైర్‌పర్సన్‌గా 'పునాటి' బాధ్యతలు స్వీకరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: విశాల సహకార సంఘం నూతన చైర్‌పర్సన్గా 'పునాటి వెంకట్రావు, డైరెక్టర్లుగా యానం వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చీమకుర్తి విశాల సహకార సంఘం నూతన చైర్ పర్సన్ పునాటి వెంకట్రావు మాట్లాడుతూ చీమకుర్తి విశాల సహకార సంఘం పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉన్నాయని, అన్ని గ్రామాలకు న్యాయం చేస్తానన్నారు. చీమకుర్తి విశాల సహకార సంఘ పరిధిలో 11 పంచాయతీలు ఉన్నాయి. వాటిల్లో దేవరపాలెం, నిప్పట్లపాడు, బుధవాడ, పులికొండ, మైలవరం, చినరావిపాడు, ఆర్ ఎల్ పురం చీమకుర్తి, మంచికలపాడు, బండ్లమూడి తొర్రగుడిపాడు పంచాయతీలు ఉన్నాయి. చీమకుర్తి విశాల సహకార సంఘం ద్వారా రైతులకు ఎరువులు, రుణాలు అందిస్తా మన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, టిడిపి నాయకులు కందిమల్ల గంగాధర్, గొల్లపూడి సుబ్బారావు, రావిపాటి రాంబాబు, కాట్రగడ్డ రమణయ్య, ఏ. శేషయ్య, కె.రాఘవరావు, జి.శివ పార్వతి, ఎన్. నాగరాజు, ఏ. వెంకన్న, ఇ. ఏడుకొండలు, వై. శ్రీను, ఆర్. రామారావు, జి.శ్రీనివాసరావు మరియు భారీ సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అక్రమ నీటి కనెక్షన్‌దారులు 26లోపు డిపాజిట్లు చెల్లించాలి

### లేకుంటే ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించేలా చర్యలు

### నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అక్రమ నీటి కలెక్షన్లు కలిగిన వారు ఈనెల 26 తేదీలోపు డిపాజిట్ చెల్లించి ఉపయెగించుకొవాలని నగర పంచాయతీ కమిషనర్ కేవీఎల్ నారాయణరెడ్డి కోరారు. లేకుంటే ఎటువంటి నోటీసులు లేకుండా అక్రమ కనెక్షన్లను తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ నీటి కనెక్షన్ దారులు డిపాజిట్లు చెల్లించాలని గత కొన్ని రోజులుగా చెబుతున్నప్పటికీ డిపాజిట్లు చెల్లించడం లేదన్నారు. అయితే ఇప్పుడిప్పుడే అక్రమ నీటి కనెక్షన్ దారులు డిపాజిట్లు చెల్లించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. అక్రమ నీటి కనెక్షన్ దారులు డిపాజిట్లు త్వరితగతిన చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ నారాయణరెడ్డి కోరారు.

# అన్నా సూక్తం 200 రోజులు విజయవంతం





వేటపాలెం, మేజర్‌న్యూస్: 100 డ్రీమ్స్ ఫౌండేషన్ అను సంస్థను స్థాపించి పేద ప్రజలకు అండగా సినీ హీరో 'కృష్ణ మానినేని' రెండు తెలుగు రాష్ట్రాలలో 'అన్న సూక్తం' అనే పేరుతో పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, ఇప్పటికి ఐదు స్టాండ్లను ఏర్పాటు చేసి దాదాపుగా 60 వేల భోజనాలను పంపిణీ చేశారు. అందులో భాగంగానే చీరాలలోనూ వేటపాలెం కూరగాయల మార్కెట్ వద్ద అన్నా సూక్తం విజయవంతంగా నిర్వహిస్తూ తన వంతు సహాయంగా ప్రజల ఆకలి తీర్చుటలో కృషి చేస్తున్న మహా మనిషి కృష్ణ మానినేని. ఈ సందర్భంగా సినీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం అతనికి ధన్యవాదాలు తెలిపారు.

## చెత్త వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు




చీమకుర్తి, మేజర్‌న్యూస్:మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ఆరో రోజు సమ్మె కొనసాగుతోంది రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ చెత్త వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ టియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనే యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్లా పట్టుదలకు పోకుండా వెంటనే డిమాండ్స్ పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ,ఇట్టా నాగయ్య, జడ పిచ్చయ్య, టీ.నరసయ్య, ఆంద్రి, విజయమ్మ అంకంరావు, కోటేశ్వరావు కార్మికులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతంగా పూర్తి



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని కంబాలపాడులో గల బూత్ నెంబర్ 213,214,215 లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి వివరించి సోమవారంతో పూర్తి చేయడం జరిగిందని యూనిట్ ఇన్చార్జి ఆవులూరి కోటప్ప నాయుడు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేసిన క్లస్టర్ ఇంచార్జి కోటప్ప నాయుడుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన చైర్మన్‌ను సత్కరించిన రోటరీ సభ్యులు



చీరాల,మేజర్‌న్యూస్: చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మించాల సాంబశివరావుకు రోటరీ భవనంలో సోమవారం ఘనంగా సత్కరించారు. చీరాలలో పారిశుధ్యం మెరుగుపరచడానికి, పట్టణాభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని చైర్మన్ చెప్పారు. అనంతరం పూలమాలతో నూతన చైర్మన్‌ని ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని చీరాల అభివృద్ధికి మరింత దోహదపడాలని వారు ఆకాంక్షించారు. ఈసందర్భంగా పట్టణంలో నెలకొన్న కొన్ని సమస్యలను నూతన చైర్మన్ దృష్టికి క్లబ్ సభ్యులు తీసుకువచ్చారు. జాలాది కృష్ణమూర్తి,తిరుమలశెట్టి లక్ష్మీప్రతాప్,పోలుదాసు రామకృష్ణ, బి.హేమంత్ కుమార్, రాఘవరావు, శ్రీనివాసబాబు, సురేష్, బాబూరావు పాల్గొన్నారు.

## వైసిపి మండల పార్టీ అధ్యక్షుడిగా దోమకాల



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో ఆర్.ఉమ్మడివరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ, దోమకాల వెంకటేశ్వర్లుని పుల్లలచెరువు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం ప్రకటించారు. తనపై నమ్మకముంచి పార్టీ అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపాడు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పయ్యావుల జన్మదిన వేడుకలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం టీడీపీ ఆర్యవైశ్య నాయకుడు ఉప్పల హనుమంత్, పుల్లలచెరువు మాజీ పట్టణ అధ్యక్షుడు కుడుముల లాలయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి పయ్యావులకి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పయ్యావుల యూత్ పగడాల వీరాంజనేయులు, హుస్సేన్, సోమయ్య, ఎస్సి పాలెం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల



## పని చేసినవారికి గౌరవం.. అదే తెలుగుదేశం

పామూరు, మేజర్‌న్యూస్: ఉప్పలపాటి హరిబాబు ఎన్నో రోజులుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేశాడు. అందుకే పార్టీ అతన్ని గుర్తించింది. చైర్మన్ పదవి ఇచ్చింది. రహీమాన్ కు జనసేన తరపున డైరెక్టర్ స్థానం లభించింది. ఇద్దరూ యువతకు ఆదర్శంగా నిల వాలి అని టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వీరిద్దరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌద రి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), బొల్లా నరసిం హారావు, పువ్వాడి రామారావు, పందిటి హరీష్, ఆకు పాటి వెంకటేష్, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, మెంటా నరసింహారావు, మన్నం రమణ య్య, దారపనేని కొండ బాబు, బద్దిపూడి మార్కు, దయండే శివశంకర్, నొస్సం నాగేంద్ర చారి, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఊరటనిచ్చిన సీఎం సహాయ నిధి




బాపట్ల, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని మోయలేని భారంతో ఉన్న బాధితులకు సీఎం సహాయ నిధి ఊరట కలిగించింది. సీఎం సహాయ నిధి నుండి రూ.19,46,083/- విలువ గల చెక్కులను లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు పంపిణీ చేశారు. స్థానిక తెదేపా క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ నియోజకవర్గంలోని అర్హులైన 27 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా అందజేస్తున్నామని వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎం సహాయనిది ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వం బాధ్యతగా భావిస్తున్నామని అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని కోరారు. మరింతమందికి ఈ సహాయం అందిలా కృషి చేస్తానని తెలిపారు. కర్లపాలానికి చెందిన బొమ్మిశెట్టి సాయి కృష్ణ, బాపట్ల పట్టణానికి చెందిన కరణం శైలజ, నక్క పాల్ దినేష్ రెడ్డి, తోట మురళి, బొమ్మిశెట్టి తాండవ కృష్ణ, ఇమ్మడిశెట్టి విష్ణుమూర్తి, ఆవుల రవణమ్మ, పువ్వాడ వెంకట చలపతిరావు, కోడూరి మల్లేశ్వరి, దోప్పలపూడి చెంచు సుబ్బారావు, రాయుడు నరేష్ కుమార్, వి సాయి మణికంఠ, వాకా వెంకటస్వామి, షేక్ సుల్తానా, ఆవుల వెంకటేశ్వర్లు, వడ్లమూడి కోటేశ్వరమ్మ, షేక్ అయాన్, షేక్ సబీరా, నీలి కృష్ణ కుమార్, గవిని పార్వతి, పుట్ట సుబ్బారెడ్డి, పాముల మౌనిక, సలగల రిత్విక్ రోషన్, భోగి రెడ్డి సుదేషన, తిరుమల శెట్టి చంద్రశేఖర్, షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ అబ్దుల్ ఖాదర్ చెక్కులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఉదయం నియోజకవర్గంలో ఆనా రోగ్యంతో బాధపడుతున్న 51 మందికీ మంజూరైన రూ.30,35,797లు ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కుల ను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనా రోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనే ది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తు తం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందచేస్తున్నామన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమ న్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 337 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3,40,04,758లు అందచేయ టం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

# అందరికీ నచ్చేలా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్

- అన్ని సౌకర్యాలతో కొత్త కాలనీలు ఏర్పాటు
- సౌకర్యాలు, ఉద్యోగాలు అన్నీ మీరు కోరుకున్నట్టే
- భూములు కోల్పోతున్న రైతులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు భరోసా



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని ఉప్పరపాలెం, రామకృష్ణాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో ఇండోసోల్ కంపెనీకి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులు,మిగిలిన గ్రామస్తులకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లభించేలా చూడడమే తన ముందున్న లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబం ధించిన నష్టపరిహారం, కొత్తగా నిర్మించబోయే కాలనీలు, వాటిలో కల్పించబోయే సౌకర్యాలు ఇలా అన్ని విషయా ల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. దీంతో ఉప్పరపాలెం,రామ కృష్ణాపురం గ్రామస్తుల ముఖాల్లో ఆనందోత్సవాలు పొం గిపోయాయి. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆ రెండు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి, గ్రామ స్థులను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాల రూపంలో ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలలోని మహిళలు, యువకులు ఇప్పటిదాకా సాగిన అబద్ధపు ప్రచారాలను పక్కనపెట్టి తమ నేతతో మనసు విప్పి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూముల విషయంలో ఏ ఒక్కరూ ఎలాంటి అనుమానాలు పెట్టు కోవద్దని,ప్రభుత్వం తరపు నుంచి అందరికీ న్యాయం జరిగేలా నష్టపరిహారం ఇచ్చేలా బాధ్యత తీసుకుంటా నని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమ కుమారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, పోలుబోయిన శ్రీనివాసులు, రాంబా బు, బ్రహ్మయ్య, కత్తి మహేష్, శారద, డేవిడ్, మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంస్కృతిక వికాసానికి పునరంకితం కావాలి

- చలనచిత్ర నటుడు కే.ఎస్. టి.సాయి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: సాహిత్య సాంస్కృతిక రంగాలలో ఉభయ తెలుగు రాష్ట్రాలకే తలమానికమైన బాపట్ల సాంస్కృతిక రంగ పునఃవైభవానికి కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ రంగస్థల, చలనచిత్ర నటులు, దర్శకులు, ప్రయోక్త కే.ఎస్.టి.శాయి అన్నారు. స్థానిక జి.ఎస్.ఎన్.టవర్స్ లో ఆదివారం బాపట్ల జిల్లా రచయితల సంఘం నిర్వహించిన ఆత్మీయుల ఆంత రంగిక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అనేకమంది కళాకారులకు జన్మనివ్వడమే కాక పలువురికి ప్రేరణ ఇచ్చి వారిని ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దిన రంగస్థల కళాశాలగా బాపట్లకు దేశ విదేశాలలో చిరస్మరణీయమైన పేరు ఉందని, ఆ ఘనతను పరిరక్షిం చుకోవలసిన బాధ్యత నేటి తరం కళాకారుల మీద ఉంద న్నారు. యువ కళాకారులకు శిక్షణ ఇచ్చేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ అవకాశాన్ని వారు సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘమైన తన రంగస్థలం అనుభవాలను కళాకారులతో ఆయన పంచుకు న్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రచయిత తిమ్మన శ్యామ్ సుందర్ మాట్లాడుతూ 77 సంవత్సరాల సుదీర్ఘ రంగస్థలం అనుభవం ఉన్న కె.ఎస్.టి. శాయికి ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని తద్వారా తెలుగు నాటక రంగాన్ని జాతీయస్థాయిలో గౌరవించినట్లు అవుతుంద న్నారు. నటరాజు విగ్రహానికి పుష్పాభిషేకంతో ప్రారంభిం చబడిన ఈ కార్యక్రమంలో పెనుమెత్స నాగ రాజు, గుండ్రెడ్డి సత్యనారాయణ, ఆకురాతి మురళీకృష్ణ, అంబటి మురళీకృష్ణ, శిట్లా సీతారాం, కళ్ళం హరినాధ రెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, బూరుగుల సంగమేశ్వర శాస్త్రి, జి. శాంతారామ్, డబ్ల్యూ.ఏ.జీ.కే.మూర్తి, షేక్ బాబా వలి,నందిరాజు విజయకుమార్, బాపట్లకు చెందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని కె.ఎస్.టి. శాయిని ఘనంగా సన్మానించారు.


# వైసీపీ నుంచి ఐదు కుటుంబాలు టిడిపిలో చేరిక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు చిలకళ కృష్ణా రెడ్డి అధ్యక్షతన, గౌరవ ప్రకాశం జిల్లా డిసియంయస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని కంకణం పాడు పంచాయతీలోని సూదనగుంట్ల ఎస్సీ హరి జన కాలనీలో ఐదు కుటుంబాలు అంటే సుమారు 30 మంది వైసీపీ వీడి, తెలుగుదేశం పార్టీలో పెనుమాల చిన్నకే శవులు, జొన్నలగడ్డ బాల చెన్నయ్య, పెనుమల చిన్నయ్య, పెనుమాలా చెన్నయ్య, పెనుమాల మల్లికార్జున ఇంకా మరి కొందరిని టవల్ వేసి పార్టీ లోకి సంగర్వంగా ఆహ్వానించిన ప్రకాశం జిల్లా డిసియంయస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ముత్తి రెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బొప్పరాజు లక్ష్మి నారాయణ, మండల నాయకులు చిలకళ వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ నీటిసంఘం అధ్యక్షులు మేడం మహేష్ రెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కారుమంచి బాలనాసర్, కామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కొటికల కొండయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇది రైతు ప్రభుత్వం.. రైతు మేలుకోరే ప్రభుత్వం: ఎమ్మెల్యే

## ఏఎంసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కౌతవరపు జనార్ధన్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లుగా ఎన్నికైన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈకార్యక్రమానికి శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య యాదవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కౌతవరపు జనార్ధన్‌తో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చైర్మన్ నాయకత్వంలోని పాలక వర్గం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే మనందరం అన్నం తింటున్నామని కోటీశ్వరుడు అయినా పేదవాడు అయినా అందరికీ అన్నం పెట్టేది రైతని అటువంటి రైతు పట్ల బాధ్యతగా పనిచేయాలి అన్నారు. రైతుకు సేవ చేసే అదృష్టం వ్యవసాయ మార్కెట్ కమిటీలకు దక్కింది. కష్టపడి పంట పండించిన రైతుకు వ్యవసాయ మార్కెట్‌లో ఎలాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకుని ఆనందంగా ఇంటికి వెళ్ళే విదంగా ఇక్కడ సౌకర్యాలు కల్పించాలన్నారు. తద్వారా మీకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, టిడిపి సీనియర్ నాయకుడు సిద్ది వెంకట బుచ్చేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో సుపరిపాలన

### టిడిపి యువనేత కార్తీక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రజాప్రభుత్వం రాష్ట్రప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు టిడిపి యువనేత, సీ.ఎస్.పురం పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పలువురు నాయకులు అన్నారు. టిడిపి అధిష్ఠానం పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సారధ్యంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం పరిధి, పట్టణంలో పలు వీధుల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి ఎన్నికల హామీలు అమలు తదితర అంశాలపై ముద్రించిన కరపత్రాలు ప్రజలకు అందించి కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ సంవత్సర పరిపాలనలో రాష్ట్ర ప్రజలు హర్షించేలా సుపరిపాలన అందిస్తున్నట్లు రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంతో సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పోకల మాల్యాద్రి, తోట వెంకటేశ్వర్లు, మన్నేపల్లి శ్రీనివాసులు, రాయిని వెంకటేశ్వర్లు, యం.నారాయణ, బత్తుల పూర్ణచంద్రరావు, స్థానికులు పాల్గొన్నారు.



## తూర్పువీరాయపాలెం ఎస్సీ కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దళితుడు నైన నాకు గత వైసిపి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయలేదని నేనే కష్టపడి పనిచేసుకొని ఇల్లు కట్టుకున్నామని వీరాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు గొట్టిపాటి లక్ష్మికి తెలిపారు. తూర్పు వీరాయపాలెంలో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఆ గ్రామ ఎస్సీ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కాలనీకి చెందిన గర్నెపోగు ఆదియా తమ ఇంట్లోకిరావాలని డాక్టర్ లక్ష్మిని కోరారు. ఆదివా ఇంటికి వెళ్ళిన లక్ష్మికి గత వైసిపి ప్రభుత్వం దళితులైన మా కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరు చేయలేదని మంజూరు చేయకపోవడంతో కూలి పనులు చేసుకుని కష్టపడి సంపాదించి ఇల్లు కట్టుకున్నామనిఅదెయ్య సుజాత దంపతులు డాక్టర్ లక్ష్మికి వివరించారు గత ప్రభుత్వంలో కాలనీలోని సగం మందికి పైగా ప్రభుత్వ పథకాలు రాలేదని ఆదేయ్య దంపతులు లక్ష్మికి తెలిపారు ప్రస్తుతం ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది పథకాల వర్తిస్తుందా లేదా తల్లికి వందనం మీ బిడ్డలకు అందాయా లేదని డాక్టర్ లక్ష్మీ అడిగి తెలుసుకున్నారు. మీ బిడ్డలను కష్టపడి చదివించి ఉన్నత స్థితికి తీసుకురావాలని డాక్టర్ లక్ష్మి ఆదిత్య సుజాత దంపతులకు సూచించారు.



# రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్‌గా చేయడమే చంద్రబాబు లక్ష్యం

### కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చలగాటమాడిన జగన్

### సిఎంసహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందులో భాగంగా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు పలు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను డాక్టర్ లక్ష్మి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్ పాదంలో రాష్ట్రంలో విధ్వంసం ఉద్వేశాలు సృష్టించడంతోపాటు కల్తీ మద్యంతో పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడారని, ఆ పాపం ఊరికే పోదని, లిక్కర్ స్కామ్ లో వైకాపా నాయకులు జైలుకు పోవటం ఖాయమని ఆమె అన్నారు. దర్శి మండలంలోని తూర్పు వీరయ్య పాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేస్తూ ఆ గ్రామానికి చెందిన తానికొండ నరసింహారావుకి 6లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, గ్రామంలోని స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాటల పాలన కాదు.. పనిచేసే ప్రభుత్వం

### ఇంటింటికీ అభివృద్ధిని వివరించిన హాజీగౌస్



పామూరు, మేజర్‌న్యూస్: ఒక్క ఏడాదిలో రాష్ట్ర ముఖచిత్రం మార్చిన పాలన ఇదే. టీడీపీ ప్రభుత్వం ఎక్కడ చేయాలో అక్కడ పనులు చేస్తోంది ఎవరికి ఇవ్వాలో వారికి మేలు అందిస్తోంది. ఇది మాటల పాలన కాదు – పని చేసే ప్రభుత్వం అంటూ టీడీపీ నాయకుడు, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ హాజీ గౌస్ స్పష్టం చేశారు. పట్టణంలోని బూత్ నెం.268లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను హాజీ గౌస్ వివరించారు. రాష్ట్రం మళ్లీ గర్వపడే దిశగా వెళ్తోంది అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సలాం ఖాజా మొహిద్దీన్, మోబినా మౌలాలి, సుభాని, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## వెల్లలచెరువు సొసైటీ పాలకవర్గం ప్రమాణం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లలచెరువు సొసైటీ అధ్యక్షునిగా అడవి పాలెం గ్రామానికి చెందిన బెల్లంకొండ ఏడుకొండలు ప్రమాణ స్వీకారం చేశారు సభ్యులుగా వెళ్లల చెరువు గ్రామానికి చెందిన కంచేటి భాస్కరరావు కామేపల్లి గ్రామానికి చెందిన గమ్మిడి కోటేశ్వరరావును నియమించారు ఈ కార్యక్రమాన్ని సొసైటీ సీఈవో రావెళ్ల ఆంజనేయులు నిర్వహించారు.


# డిజిపేట పంచాయితీ పరిధిలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: సోమవారం తెలుగు దేశం అధిష్టానం పిలుపుమేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య సూచనలతో మండలంలోని డిజిపేట పంచాయితీ పరిధిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం ఎన్నికల హామీలు అమలు గురించి కరపత్రాలు అందించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా సుపరిపాలన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పావలి తిరపతయ్య(పెద్దాయన), తులాబందుల బ్రదర్స్, వి.ప్రసాద్, పంచాయతీ టీడీపీ కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని మండల క్లస్టర్ ఇంచార్జి ఆవులూరి యలమంద అన్నారు. సోమవారం నగర పంచాయతీ పరిధిలోని శ్రీపతినగర్, రాంనగర్‌లలో సుపరిపాలనలో తొలిఅడుగులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, టిడిపి నాయకులు కల్లూరి సోమయ్య, గోగినేని రమణయ్య,ముని శ్రీనివాసులు, టిడిపినాయకులు పాల్గొన్నారు



## బిజెపి బలోపేతమే లక్ష్యం: శెగ్గెం శ్రీనివాసరావు

### – జిల్లా నూతన కమిటీ నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా జిల్లా నూతన కమిటీని నియమించినట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్ర పార్టీ అనుమతితో జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్స్‌గా రాయపాటి అజయ్, అషారావు, పిచ్చయ్య, టి.నారాయణరెడ్డి,ప్రసాద్, నరాల శ్రీనివాసరెడ్డి, జీ.శ్రీనివాసరావు, జిల్లా జనరల్ సెక్రటరీలుగా ఏ. అమరసింహాం, అశోక్‌రెడ్డి, డా. జే.వి నారాయణ, జిల్లా సెక్రటరీలు కె. రాధా కృష్ణ, డి. అహల్యా, విజయరావు, శివ కుమారి, మద్దెల లక్ష్మీ, బి. వెంకటేష్, ఎ. బాలకోటయ్య, జిల్లా ట్రెజరర్ బి. వినోద్, సోషల్ మీడియా వింగ్ కన్వీనర్ అనీల్, జిల్లా ఐటి కన్వీనర్ గుర్రం సత్యనారాయణలతో పాటు 22 మందిని ఎగ్జిక్యూటీవ్ సభ్యులను నియమించారు. అధికారికంగా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## క్రీడలకు ప్రాధాన్యతనిచ్చిన చంద్రబాబు

### హంపికి అభినందనలు తెలిపిన డాక్టర్ లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: క్రీడలకు, క్రీడాకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యతనిచ్చారని, ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు పనిచేసిన సమయంలో పలు క్రీడలకు సంబంధించిన స్టేడియాలు ఏర్పాటు చేయడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. చదరంగ రాణి కోనేరు హంపికీ హృదయపూర్వక అభినందన లను డాక్టర్ లక్ష్మి తెలిపారు. ఫీడె చెస్ ప్రపంచ కప్ సెమీ ఫైనల్‌కు చేరుకొని భారత దేశానికి గర్వకారణంగా నిలిచారని, మీ పట్టుదల, కృషి, అద్భుత ప్రతిభ భారత యువతకు స్ఫూర్తిదాయకం కావాలని డాక్టర్ లక్ష్మి అన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



పొదిలి, మేజర్ న్యూస్: అన్ని వర్గాల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి గునుపూడి భాస్కర్ అన్నారు. సోమవారం పట్టణంలోని 13, 14 వార్డుల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాలు అందించి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సామి రాజా, కారం శెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో జిల్లాకు చేసిందేమీ లేదు



**మొదటి పేజీ తరువాయి** ప్రాజెక్టును పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. అదే విధంగా వెలిగొండ పూర్తి చేస్తామని, అదే కాకుండా పులివెందులకు సైతం నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ క్రమంగా అమలు చేస్తోందని చెప్పారు. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే కూటమి పాలనా ధ్యేయమని మంత్రి స్వామి స్పష్టం చేశారు.





# నాణ్యమైన విద్యుత్తు కూటమి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** సబ్‌స్టేషన్లు నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగమని, చుట్టుపక్కల ప్రాంతాల్లలో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో నగర పరిధిలో ఇకపై అర్థాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా ప్రజలు నష్టపోయే పరిస్థితులు తలెత్తవని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు పింఛను పెంపు, తల్లికి వందనం, దీపం పథకం అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ సబ్



స్టేషన్ పూర్తయితే సమీపంలో ఉన్న ప్రాంతాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నగరపరిధిలోని గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని, ప్రజలకు, రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. అలాగే కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందన్నారు. ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతు న్నట్టు తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని అమలులో సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అన్సారియా, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వరరావు, డిఈ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాంలో దోషులెంతటి వారైనా చర్యలు తప్పవు





**మొదటి పేజీ తరువాయి** వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. అస్తవ్యస్తమైన విద్యుత్ శాఖను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గాడిలో పెడుతున్నామన్నారు. లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు రూ.6 వేల కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. వైసీపీ నేతలు విద్యా వ్యవస్థలోనూ రాజకీయాలకు పాల్పడి భ్రష్టు పట్టించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చే బ్యాగులు, పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేస్తూ నాణ్యతలేని వస్తువులను పంపిణీ చేశారని మండిపడ్డారు. మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకే రోజు తల్లికి వందనం పథకంలో భాగంగా రూ.10 వేల కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరువానలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే బిఎన్

**మొదటి పేజీ తరువాయి** శంకు స్థాపన చేశారు. అనంతరం మెట్టువారి పాలెం గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం లో పాల్గొని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రా లను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర




మంలో మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, కాకర్ల లక్ష్మివరప్రసాద్, డాక శ్రీనివాసరెడ్డి, గంగి రమణారెడ్డి, మెట్టు సుబ్బయ్యనాయుడు, మెట్టు ఉమామహేశ్వరరావు, ఈదరరాజా, ఝాన్సీ, జాన్సన్, డాక నరసరెడ్డి, రాఘవరెడ్డి, పూల కొండయ్య, మిరియాల రవణమ్మ, మండే బాబురావు, పీకా భైరాగి, సృజన, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలపరిధిలోని మడ నూరు సముద్రతీరంలో ఆదివారం రాత్రి గల్లంతైన యువకుని సోమవారం ఉదయం లభ్యమైందని కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే టంగు టూరు మండలం, మర్లపాడు గ్రామానికి చెందిన జలదంకి నాగ చందు అలియాస్ చందు తండ్రి సురేష్ 19 సంవత్సరాలు వైశ్య కులంకు చెందిన యువకుడు సముద్ర స్నానానికి ఆదివారం తన స్నేహితులతో కొత్తపట్నం మండలం మడనూరు బీచ్ నందు సముద్ర స్థానం చేస్తుండగా సముద్రపు అలలకు కొట్టుకొని పోయి గల్లంతైన సంఘటన జరిగింది. సోమవారం ఉదయం 8 గంటల సమయంలో వజ్జిరెడ్డిపాలెం సముద్ర తీరంలో మృత దేహం బయటకు కొట్టుకొచ్చింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కొత్తపట్నం ఎస్సై వి. సుధాకర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.



# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



సూర్యా ప్రతినిధి బాపట్ల: బాపట్ల, గుంటూరు జిల్లాలలో రాత్రిపూట వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని బాపట్ల సిసిఎస్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ముద్దాయి అరెస్టుకు సంబంధించిన వివరాలను జిల్లా సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ సోమ వారం సిసిఎస్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాల కేసులను సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి వాటిని ఛేదించేందుకు , డిఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో, ఇన్స్పెక్టర్ ప్రేమయ్య, సీసీఎస్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి. వీరు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న బాపట్ల మండలం మూలపాలెం గ్రామంకు చెందిన బెజ్జం. జగదీష్ (30 సం.లు) ను సోమవారం పర్చూరు నుండి చిలకలూరిపేట రోడ్డులో వై జంక్షన్ వద్ద అదుపు లోకి తీసుకున్నారు. నిందితుడు నర్సింగ్ పూర్తి చేసి ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండేవాడు. సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. తాళం వేసిన, నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాలలోని ఇళ్లను రెక్కీ చేసి రాత్రి వేళలో దొంగతనాలకు పాల్పడుతాడు. బాపట్ల జిల్లాలోని పర్చూరు, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో, గుంటూరు జిల్లాలోని కాకుమాను, వట్టిచెరుకూరు పోలీసు స్టేషన్ పరిధిలలో దొంగతనాలకు పాల్పడ్డాడు. మొత్తం 6 కేసులలో రూ.10,37,000/- విలువ గల బంగారు ఆభరణాలు, టివిలు, సెల్ ఫోన్ లు, ట్యాబ్ లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను ముద్దాయి నుండి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పి.ప్రేమయ్య, ఇన్స్పెక్టర్ , ఎస్సైలు స్వర్ణ రవిప్రకాష్, బి.రాంబాబు, కానిస్టేబుల్స్,ఎస్. కోటేశ్వర రెడ్డి డి.వై. దాసు, కె.చిరంజీవి, ఆర్.వెంకట కృష్ణ లను సిసిఎస్ డిఎస్పీ, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## సర్వేయర్లు భాధ్యతగా పనిచేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సచివాలయ సర్వేయర్లు బాధ్యతగా పనిచేసి మంచిపేరు తీసుకురావాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఇటీవల మండలంలో బదిలీపై వచ్చిన పలువురు గ్రామ సచివాల య సర్వేయర్లు తహశీల్దారును మర్యాదపూర్వకం గా కలి శారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి ఇబ్బందులు లేకుండా సమస్యలను సామరస్యంగా వివాదరహితంగా పరిష్కరించి బాధ్యతగా విధులపట్ల పనిచేసి రైతుల ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రజల అభిమానాన్ని పొందాలని సూచించారు.

## 'మీకోసం'కు 2 అర్జీలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి ప్రజల నుండి రెండు అర్జీలు దాకల య్యాయి. తహసీల్దార్ ఎస్.ఎల్.నారాయణరెడ్డి ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించారు. సర్వే కొలతలకు సంబం ధించి రెండు అర్జీలు వచ్చినట్లు తాహసిల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీ డీవో డి.సురేష్ బాబు, వెలుగు ఏ.పీ.ఎం టి.బాబురావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, ఎన్ఆర్ఈజీఎస్ మండల ఏపీవో. వాసంతి, మండల విద్యాశాఖ సి.ఆర్.ఎం.టి.కె. మారుతి శివప్రసాదరావు, ఆర్డబ్ల్యూఎస్ ప్రతినిధి మేళం సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గుమ్మలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం అచ్యుతా నందన్ మృతికి సంతాపం



కనిగిరి, మేజర్‌న్యూస్: విశ్రాంత సిపిఐఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వీఎస్ అచ్యుతా నందన్ మృతి పట్ల సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జీవి కొండారెడ్డి సంతాపం తెలియజేశారు. అచ్యుతా నందన్ కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టుద్యమ నిర్మాణానికి, దేశవ్యాప్త ఉద్యమానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం పట్ల జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సేవలు అందించడానికి కృషి చేస్తా: ముత్తుముల సంజీవరెడ్డి







కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు సహకార పరపతి సంఘం ద్వారా రైతన్నలకు మెరుగైన సేవలు అందించడానికి తన శాయ శక్తుల కృషి చేస్తానని సోమవారం కొమరోలు ఎల్ఎస్సిఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవ సభలో చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి తెలియజేశారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ముత్తముల సంజీవరెడ్డి గృహం వద్ద నుంచి కార్యకర్తలంతా భారీ సంఖ్యలో చేరి, దేవాల యంలో పూజల అనంతరం బాణాసంచాలు కాల్చుకుంటూ ర్యాలీగా కార్యాలయం వద్దకు చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సోదరుడు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చైర్ పర్సన్‌గా నన్ను ప్రతిపాదించిన, నేను మరొకరికి అవకాశం కల్పించాలని కోరిన బలవంతంగా చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టాల్సిందే, సేవలు అందిం చాల్సిందేనని తెలియజేయడంతో, చేప ట్టడం జరిగిందని అన్న నాపై ఉంచిన నమ్మకా న్ని ఏ మాత్రం వమ్ము చేయకుండా మండలం లోని రైతు సోదరులందరికీ ప్రాముఖ్యంగా కొమరోలు పరపతి సహకార సంఘంలో ఉన్న సభ్యులందరికీ తప్పక సాయి శక్తుల కృషిచేసి సేవలందిస్తానని ఒకవేళ తన పరిధి దాటి ఉన్నట్లయితే ఎమ్మెల్యే సహకారంతో పూర్తిస్థాయి సేవలందించడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ డి.బాలీశ్వరయ్య, వైస్ చైర్మన్ ఓబుల్ రెడ్డి, ఎడవకల్లు సహకార సంఘ చైర్మన్ రవీంద్రారెడ్డి, పాలకవర్గ సభ్యులు, కార్యా లయ సిబ్బంది, మండల కూటమి ప్రభుత్వ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: మోదుగుల



బాపట్ల, మేజర్‌న్యూస్: పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నని 2029లో జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేందుకు జిల్లా లోని అన్ని నియోజకవర్గ నాయకులతో కలసి పనిచేస్తానని మోదుగుల బసవ పున్నారెడ్డి అన్నారు. పట్టణంలోని దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మార్గ్‌లో గల మోదుగుల బసవపున్నారెడ్డి రెడ్డి డిగ్రీ కళాశాలలో సోమ వారం పిట్టల వానిపాలెం మండలం కోమలి గ్రామ వాసులు ఆయనను కలసి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగుతూ అనేక కార్యక్ర మాలు చేపట్టారని గతంలో పీవీ పాలెం మం డలం ఎంపీపీగా పని చేసిన సమయంలో పీవీ పాలెం మండలం అభివృద్ధి చేశారని ఆయ న ఎంపిక పట్ల గ్రామ వాసులు, అభిమానులు హర్షణ వ్యక్తం చేస్తూ కేకు పోయించి నోరు తీపి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బసవపున్న రెడ్డి మాట్లాడుతూ మాజి ముఖ్య మంత్రి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంగా పార్టీ పెద్దలైన వై వి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, లేళ్ళ అప్పిరెడ్డి,మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి అందరూ కూడా పదవి రావడానికి సహకరించారని వారి అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు క్రిష్ణ కిషోర్, కంచర్ల బెంజిమెన్, కంచర్ల బాబు రావు, జాలాది కోటేశ్వరరావు,మేక సురేష్, బొలిమేర ఇస్సాకు, నంగు గోవర్ధన్ రెడ్డి,శీలం పోలి రెడ్డి, అక్కల కృష్ణారెడ్డి, ఆంజనేయ రెడ్డి, అక్కల బాబు రెడ్డి, విష్ణుమూర్తి రెడ్డి, మారుప్రోలు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరి ధిలోని పెద్ద దోర్నాలలో సాధారణ తనిఖీల్లో భాగ ంగా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ పీడీ ఎస్.సు వర్ణ దోర్నాలలో పర్యటించారు. అంగ న్వాడీ కార్యకర్తలకు ప్రీస్కూల్ నడుపుటలో రికా ర్డ్స్ విషయాలలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరి ంచారు. పిల్లలకి బాలింతలకి రేషన్ సరైన సమ యంలో తప్పనిసరిగా అందించాలి అని సూచన లు ఇచ్చారు. కార్యక్రమంలో పీడీ ఎస్.సువర్ణ, సీనియర్ అసిస్టెంట్ జాని బాషా, సిడిపిఓ కమ లా కుమారి, అంగన్వాడి సూపర్వైజర్-1 అంజ మ్మ, సూపర్వైజర్ లక్ష్మి దేవి, అంగన్వాడీ యూని యన్ లీడర్స్, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమ్మె ఫలితంగా గత ఆరు రోజులుగా పట్టణంలోని వార్డుల్లో భారీగా చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు చెత్తను తొలగించేందుకు కోవిడ్ 19 కార్మికులతో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సోమవారం చర్యలు చేపట్టారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్య టించి, కార్మికుల చేత చెత్తను తొలగింప చేశారు. పివిఆర్ పార్కు పరిసరా లలో పారిశుధ్య కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ స్వయంగా పర్యవేక్షిం చారు. మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, అదేవిధంగా కార్మికులు కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకు ండా సమ్మె చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఈ సందర్భంగా సూచించారు.

## గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల తనిఖీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశా లను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న అల్పాహారాన్ని ఆయ న స్వయంగా పరిశీలించి, రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనం తరం పాఠశాలలోని టాయిలెట్లను, పరిసరాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు పాఠ శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సి పాలిటీ తరఫున గిరిజన సంక్షేమ గురుకుల హాస్టల్‌కు ఎటువంటి సహాయ, సహకా రాలు కావాలన్నా అందిస్తామన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలను నిర్వహిస్తున్నాయని, విద్యా ర్థుల వసతి సౌకర్యాల కోసం కోట్లాది రూపాయలు నిధులను ప్రభుత్వం ఖర్చు చేస్తుంద న్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని విద్యార్థులు అందిపు చ్చుకొని, బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ సూచించారు.

## డిగ్రీ ఫలితాల్లో వైష్ణవి విద్యార్థుల ప్రభంజనం



కనిగిరి, మేజర్‌న్యూస్: సోమవారం విడుదలైన ఆంధ్రకేసరి యూని వర్సిటీ డిగ్రీ 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఎప్పటి లాగే యూనివర్సిటీ ర్యాంకులు, టౌన్ ఫస్ట్ ర్యాంకులు వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు సాధించారు. బీఎస్సీ హానర్స్ జువాలజీ నందు మితుకుళ్ల జయలక్ష్మి 9.66/10 మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. బీఎస్సీ హాస్టల్స్ నందు అంబవరపు నందిని 9.15/10 మార్కులుతో టౌన్ టాప్ ర్యాంకు సాధించారు. బీకామ్ కంప్యూటర్స్ నందు అల్లు భవాని 9.12/10, బీఎస్సీ హానర్స్ బోటనీ నందు నారబోయిన గాయత్రి 9.40/10, టౌన్ టాప్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ఇంతటి ఘన విజయాలు సాధించిన విద్యార్థులను వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## 27న మెగా జాబ్‌మేళా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జె.రవితేజ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబు మేళాలో పదికి పైగా బహుళ జాతీయ కంపెనీలు బృందం పాల్గొన్నట్టు ఆయన పేర్కొ న్నారు. సంత నూతలపాడు నియోజకవర్గం, జిల్లాలో గల 18 నుండి 30 సం వత్సరాలు మధ్యగల పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియో గపరుచు కోవాల్సిందిగా ఆయన కోరారు. మెగా జాబు మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10 వేలు నుండి రూ.25వేలు వరకు వేతనం ఇవ్వ బడనున్నట్టు జిల్లా నైపుణ్య అభి వృద్ధి అధికారి రవితేజ యాదవ్ తెలిపారు. మరిన్ని వివరాల కు ఎస్.కె.బాషా, మొబైల్ నెంబర్ 9963005209ను సంప్రదించవలసిందిగా కోరారు.

## ఏపి ఈఎస్ఐ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్యసేవలకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపిలో ఇఎస్ఐ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్య సేవలకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఇఎస్ఐ వైద్యశాలలు, పని చేయుచున్న ఉద్యోగులు, నిర్మాణంలోని వైద్యశాలలు, నిధులు, సిబ్బంది, రోగులు, స్థాయి పెంపుతో నవీకరణ గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే వివరణ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాకినాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి మరియు విజయవాడ పట్టణాలలో ఇఎస్ఐ వైద్యశాలలు పనిచేయుచున్నాయని, గుంటూరు, కర్నూలు, శ్రీకాకుళం, శ్రీసిటీ నెల్లూరు పట్టణాలలో వైద్యశాలకు స్థలాల కేటాయింపు దశలో ఉన్నాయని, నిర్మాణ పనులు అప్పగించబడినవని, విజయనగరం, విశాఖపట్నం అత్చుతాపురం పట్టణాలలో నిర్మాణాలు వివిధ దశలలో వున్నాయని తెలిపారు. ఈ వైద్యశాలలో లబ్ధిదారులకు సరిపడా అన్ని సదుపాయాలు, వైద్య సేవలు అందించుటకు నిధులు రాష్ట్రాలకు విడుదల చేయబడుచున్నవని, గత ఐదు సంవత్సరాలలో కేంద్రం, రాష్ట్రాల వాటా కింద రూ 973 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం, విజయవాడ పట్టణాలలోని వైద్యశాలలకు సంబంధించి 800 పోస్టులు మంజూరు కాగా, 273 భర్తీ అయ్యాయని, 527 ఖాళీగా వున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ఇఎస్ఐ వైద్యశాలలలోని అన్ని పరికరాల పనితీరుపై ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ నియమించిన నిపుణుల కమిటీ అందించిన శిఫార్సులపై పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

**ప్రజా సమస్యల పరిష్కార దిశగా కూటమి పాలన - వైసిపి నాయకులకు ప్రశ్నించే అర్హత లేదు**

**ఆదిమూర్తిపల్లె, ఉయ్యాలవాడ 'సుపరిపాలనలో తొలిఅడుగు'లో ఎమ్మెల్యే ముత్తుముల**





గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చి చూపించే చేతల ప్రభుత్వమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం గిద్దలూరు మండలంలోని ఆదిమూర్తిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. మహిళలతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యేకి తెలియచేయగా వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉయ్యాలవాడ గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు రాష్ట్రంలో అరాచకం సృష్టించటం తప్ప, చేసిందేమి లేదని, బటన్ నొక్కటం తప్ప, తట్ట మట్టి పోసి ఒక గుంతను అయిన పూడ్చారా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను నయవంచన చేశారన్నారు. వైసీపీ పాలకులకు ప్రశ్నించే అర్హత లేదని, గత ఐదేళ్లలో వారు చేసిన అరాచకానికి ప్రజలు గడిచిన ఎన్నికల్లో బుద్ధి చెప్పిన వారిలో మార్పు రాలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విట్టా రాజారమేష్, మాజీ సర్పంచ్ చెన్నబోయిన రామకృష్ణ, విట్టా ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, ఆవుల రాజగోపాల్, సొసైటీ బ్యాంకు డైరెక్టర్లు బద్రి గోపాల్ రెడ్డి, ఎస్. ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు నంది శ్రీను, దప్పిలి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు బోధనబోయిన గోపాలకృష్ణ, మందగిరి రంగస్వామి, రామలింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొండూరి నరసింహులు, ఎస్సి నాయకులు దాసరి విజయరాజు, మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## గడువులోగా పరిష్కారం చూపాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్దేశించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు, ఎస్.డి.సీలు వరకుమార్, శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, పార్థసారథి, కుమార్‌లు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గిస్తే రైతులకు సాగు ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. బయో ఫెర్టిలైజర్స్, జీవ ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలిసి ఆమె ప్రారంభించారు. బయోఫెర్టిలైజర్స్, జీవ ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం వల్ల పర్యావరణానికి ఎంతో ముప్పు కలుగుతోందన్నారు. బయో ఫెర్టిలైజర్స్ వాడకం వల్ల నేల సారం మెరుగుపడుతుందున్నారు.

# ప్రజా సొమ్ము దోచుకున్న ఎవరికైనా శిక్ష తప్పదు

**వికాసం కోసం పరితపించే నాయకుడు సీఎం చంద్రబాబు**

**విధ్వంసం సృష్టించేది జగన్‌రెడ్డి - గెలిపించినా ఓడించిన ప్రజలే మాకు దేవుళ్ళు**

**ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత**

**కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు**

**జోరువానలో 'సుపరిపాలన తొలి అడుగు'లో డాక్టర్ లక్ష్మి దంపతులు**

దర్శి, మేజర్‌న్యూస్: గెలిపించినా ఓడించిన ప్రజలే మాకు దేవుళ్ళని ప్రజా సమస్యలకే మా మొదటి ప్రాధాన్యమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశంలో భాగంగా సోమవారం తూర్పువీరాయపాలెంలో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో కలిసి ఆమె పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల సొమ్ము దోచుకునే పార్టీలు, నాయకులకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. 3,500 కోట్లు ఒక్క లిక్కర్ స్కాంలోనే దోచుకొని దాచుకున్నారని, కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆస్తులను కాపాడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నామని చెబుతుంటే ప్రభుత్వ ప్రతినిధిగా తనకెంతో ఆనందంగా ఉందని చెప్పారు. ప్రజల కోసం, వారి హక్కుల కోసం, మేలు చేయాలనే తలంపుతో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కాలంలో దర్శి నియోజకవర్గంలో గత వైసిపి నిర్లక్ష్యానికి నిలువుటద్దాలుగా అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ





తున్నామని చెప్పారు. ఎవరికైనా సాంకేతికంగా సంక్షేమ పథకాలు అందకపోతే సంబంధిత అధికారుల ద్వారా వెంటనే చర్యలు చేపట్టాలని పార్టీ నాయకులను కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మికి తూర్పువీరాయపాలెం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు మందాది వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు చిన్న, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు మధుమంచి ఏడుకొండలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## జిల్లాలో జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీ నుంచి ప్రభాత్ శర్మ, నందలాల్ గుర్జార్ జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందంగా ప్రకాశం జిల్లాకు అధికారిక క్షేత్రసందర్శన నిమిత్తం సోమవారం విచ్చేశారు. ఈనె 31 వరకు జిల్లాలో భారత ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న వివిధ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలును సమీక్షిస్తారు. ఈ సందర్భంగా జాతీయ బృందం సభ్యులు కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం, జిల్లాలోని పలు శాఖాధికారులతో (ప్రాజెక్ట్ డైరెక్టర్ - జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ప్రాజెక్ట్ డైరెక్టర్ - జడ్పీ సిఈవో, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ - హౌసింగ్, సూపరింటెండెంట్ పిఆర్ అండ్ అండ్ ఆర్‌డబ్ల్యూఎస్, డిపివో, ఏడి సర్వేలతో సమావేశమై, బృందం వారు క్షేత్రస్థాయిలో అమలవుతున్న పనులపై అభిప్రాయాలను పొందారు. అనంతరం ఒంగోలులోని రూడ్‌సెట్‌ను సందర్శించి శిక్షణ పొందుతున్న సెంటర్లను పరిశీలించారు.






# ఆర్థిక సంఘం నిధులు ఇవ్వాలి

సూర్య ప్రతినిధి బాపట్ల: గ్రామపంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి కృష్ణమోహన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ లో బాపట్ల జిల్లా సర్పంచుల సంక్షేమ సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. అనంతరం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సర్పంచుల మాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం 2024-2025 ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంవత్సరం నిధులను రూ.1121 కోట్ల రూపాయలను విడుదల చేసిందని కానీ గత ఆరు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక గ్రామపంచాయతీలు విధులు లేక వేసవికాలంలో ఇబ్బందులు పడి మరలా వర్షాకాలం ప్రభావంతో పారిశుధ్య పనులు మురుగు కాలువ పూడికతీత బ్లీచింగ్ జీతభత్యాలు తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని గత డిసెంబర్ లో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు పంపిన నేటి వరకు నిధులు గ్రామపంచాయతీలకు విడుదల చేయలేకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే గ్రామపంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయతీల ఖాతాలో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రమం తప్పకుండా సర్పంచ్ల గౌరవ వేతనం విడుదల చేయాలని పెంపుదల చేయాలని పంచాయతీలకు రిజిస్ట్రేషన్ సత్యాజీలను విడుదల చేయాలని కోరారు.నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రతిరోజు గ్రామాలలో ఏదో ఒక విడుదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని తెలియజేశారు. కలెక్టర్ చొరవ చూపి తక్షణమే 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీలకు విడుదల చేయించాలని సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ ఎం శ్రీకాంత్, కిషోర్, బాపట్ల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బొలిమేర అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, డి అంకమ్మ, గణపవరం సర్పంచ్ నాగ అంజిరెడ్డి, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి ధర్నా

గిద్దలూరు, మేజర్న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం దగ్గర అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి.స్వర్ణ ఏమున్నా మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ యాప్తోటి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆహారం ఇచ్చేటువంటి ఫేస్ యాప్ చేయడంలో సర్వర్ సైట్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఓటీపీలు సక్రమంగా రాకపోవడంతో లబ్ధిదారులు కేంద్రాలకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని పాత పద్ధతిలో మాన్యువల్ రూపంలో లబ్ధిదారులకు సేవలు ఇవ్వాలని అన్నారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా అంగన్వాడి వర్కర్లకు పనివారం పెరిగిందని దీనిద్వారా వర్కర్లు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయ, రవణమ్మ, నాగలక్ష్మి, మల్లీశ్వరి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## తూటికాడ పెన వేసుకుని గేదెలు మృతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: గంగోలు మెయిన్ డ్రైన్ లో చంపాడు వంతెన వద్ద తూటికాడలో చిక్కుకొని మూడు పాడి పశువులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం పోతుమర్రు గ్రామానికి చెందిన చౌటూరి పిచ్చయ్య తన గేదెలను కడిగేందుకు ఆదివారం కా లువలోదించగా దిగిన గేదలు బయటికి రాకుండా తూటి కాడ కాళ్లకు చుట్టుకుని మునిగి పోయాయన్నారు. సోమవారం పశువులు మృతి చెంది తూటికాడలో పైకి తేలడంతో గుర్తించడం జరిగిందన్నారు.మూడు గేదలు మృతి చెందడంతో రైతు పిచ్చయ్య తీవ్ర ఆవేదనకు గురయ్యారు.సుమారు వీటి విలువ మూడు లక్షల పైబడి ఉంటుందని గ్రామానికి చెందిన రైతులు తెలియజేస్తున్నారు.



## అంగన్వాడీ లబ్ధిదారులకు ఫేస్ యాప్ రద్దు చేయాలి

నిజాంపట్నం, మేజర్న్యూస్: అంగన్వాడి లబ్ధిదారులకు ఫేస్ యాప్ రద్దు చేయాలి అన్ని యాప్లు అన్ని ఒకే యాప్ గా మార్చాలని కోరుతూ పల్లపట్ల ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ .మణిలాల్ పాల్గొని మాట్లాడుతూ సెంటర్ నిర్వహణకు ఒక్క యాప్ మాత్రమే నిర్వహించాలి ఐసిడిఎస్ లక్ష్యం పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు, ఆహారం, ఆరోగ్యం, విద్యని అందించాలి అన్నారు. పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్, తీసుకురావడంతో లబ్ధిదారులకి ఓటీపీ ద్వారా ఈ కేవైసీ చేసి ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇచ్చేలా పెట్టిన నిబంధనను తొలగించాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ పల్లపట్ల అధ్యక్షురాలు మేరీ మణి, సిఐటియు నిజాంపట్నం మండల కన్వీనర్ సిహెచ్. ప్రహ్లాదుడు, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రక్త అవయవ, శరీర దాన శిబిరం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఆపదలో ఉన్న తోటి మనిషికి రక్తదానం, అవయవదానం, శరీర దానం వంటివి చేయడం మానవ ధర్మం అని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్ బోస్ అన్నారు.మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చీలు రోడ్డు సెంటర్ లో గల ఎకో హౌస్ నందు ఉచిత రక్తదానం ,అవయవ దానం, శరీర దానం శిబిరం సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్ బోస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 17 మంది రక్తదానం చేశారు. 12 మంది అవయవ దానం, 11 మంది శరీర దానంకు అంగీకరించారు. ఈ సందర్భంగా శరత్ బోస్ మాట్లాడుతూ వేరొకరి జీవితాన్ని కాపాడటానికి మించిన దానం ఇంకొకటి లేదు, అది మానత్వానికి ప్రతీక. అత్యవసర సమయాల్లో ప్రతిరోజు రక్త మార్పిడి మూలాన చావు బ్రతుకుల్లో కొట్టుమిట్టాడే అనేకమంది ప్రాణాలు కాపాడబడుతున్నాయని అందరికీ తెలిసిన విషయమే. కాపాడబడిన వారు ఎవరికో తండ్రి, కొడుకు, కూతురో, తల్లి అయి ఉంటారు. అవసరం ఎవరికీ ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు. మనం చేయగలిగినప్పుడు తోటి మనిషికి సాయం చేయడం మానవ ధర్మం అని, అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని తెలిపినారు. మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పంగులూరి. హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల సంస్థ తరపున ఒక సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజున రక్తదానం ,అవయవ దానం, శరీర దానం శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. చీరాల మానవతా సేవా సంస్థ అధ్యక్షులు ఏ.నాగ వీరభద్ర చారి, సెక్రటరీ వడలి.రాధాకృష్ణ ,కోశాధికారి గుత్తి శివకుమార్, బాపట్ల శాఖ ఉపాధ్యక్షులు అల్లాడి. రవికుమార్, మహిళా సమైక్య అధ్యక్షురాలు కోలా పద్మజ, సంస్థ మహిళా కార్యదర్శి కర్పూరపు మంజులత , బాపట్ల శాఖ కోశాధికారి సన్నంశెట్టి. కేసువులు, జాయింట్ సెక్రెటరీ ఎం సూరిబాబు, ఆత్మీయ శాఖ అధ్యక్షులు కరణం రవీంద్ర, సభ్యులు విశ్రాంత అధ్యాపకులు జి శాంతారామ్, డాక్టర్ సిహెచ్. వి. వి. సత్యనారాయణ, కోలా సుబ్బారావు, ప్రసన్నాంజనేయులు, తోట రామాంజనేయులు, చీరాల ప్రభుత్వ వైద్యశాల రక్తదాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్, రొలెటర్స్ పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: స్థానిక ఎం.ఆర్.సి భవనంలో దివ్యంగా విద్యార్థులను ప్రోత్సహించాలని ఎంఈఓ బి మస్తాన్ నాయక్ అన్నారు. అనంతరం వీల్ చైర్, రొలెటర్స్ను ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ పంపిణీ చేశారు. దివ్యంగా విద్యార్థులను ప్రోత్సహించి విద్యాపరంగా అభివృద్ధి చేసేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎం.ఆర్.సి భవనంలో ఎంఈఓ మస్తాన్ నాయ క్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం సమకూర్చిన వీల్ చైర్స్ రిలేటర్స్ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ న్యూనత భావాన్ని విడనాడి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని ఆయా అవకాశాలు సద్వినియోగం చేసుకో వాల న్నారు. కార్యక్రమంలో ఐ.ఈ.ఆర్.పి షేక్ రిహానా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ సిబ్బందికి శానిటేషన్ కిట్లు పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అందించే శానిటేషన్ కిట్లను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు, చెప్పులు,తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లమాటి మోహనరావు,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, ఈఓపిఆర్డి శేఖర్,పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది ఉన్నారు.

# మాజీ సైనికుల నామినేటెడ్ పోస్టుల ప్రమాణస్వీకారంలో తాండ్ర






బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొట్టమొదటి రాష్ట్ర స్థాయి జనరల్ బాడి మీటింగ్, నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరగడం సంతోష దాయకం అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివ రావు తెలియ జేశారు. ముందుగా అనంతపురం శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి అనంతపురంలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించవలసిందిగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరగా, సానుకూలంగా స్పందించిన శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అనంతపురం పట్టణం ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల జనరల్ బాడి మీటింగ్ లో సంక్షేమానికి సంబంధించిన అనేక విషయాల పై చర్చించి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క అభివృద్ధికి నిస్వార్ధంగా కట్టుబడతాము అని రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులు, మాజీ సైనికుల నాయకులు, వీరనారీమణులు ప్రతిజ్ఞ చేసారు. మన రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం మీద నమ్మకంతో నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఇంత పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులు, మాజీ సైనికుల నాయకులు, వీరనారీమణులు తరలి రావటం సంతోషించదగిన విషయం అని రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్ తెలియ జేశారు. రాష్ట్ర కమిటీలో గౌరవ సలహాదారులు గా సీనియర్ మాజీ సైనికులు ఎ పి నాయుడు, సుంకర శేషగిరి రావు లు ప్రమాణం చేయగా, రాష్ట్ర కమిటీ టెక్నికల్ ఇం చార్జి గా అనుభవజ్ఞులైన సీనియర్ మాజీ సైనికులు అడపా శంకర్, రాష్ట్ర కమిటీ ఆడిటర్ గా కె గురా య రెడ్డి, అదనపు కోశాధికారిగా దొమ్మేటి సత్యనా రాయణ , రాష్ట్ర కమిటీ మీడియా ఇంచార్జి గా విజ య్ కుమార్, మహిళా కార్యదర్శిగా ఏం సరోజినీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నో వ్యయప్రయా సల తో అనంతపురంలో జరిగిన సభను జయప్ర దంగా నిర్వహించిన ఆ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటి ఉపాధ్యక్షులు పి విశ్వేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, రమేష్ రెడ్డి, సురే ంద్ర, నల్లపరెడ్డి, హేమంత్ రెడ్డి, మురళి, ప్రసాద్, జయ చంద్ర , సభ్యులు అందరికీ రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకు మార్ ఏపీ ఆర్ ఎం ఎస్ ఎస్ ఎస్ సభ్యులు అంద రూ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్ర మంలో రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీ ఇల్లా మన్మథ రావు, ట్రెజరర్ ఉమా మహేశ్వరరావు, గౌర వాధ్యక్షులు అన్నే రామారావు మొదలగు మాజీ సైనికుల నాయకులు, జిల్లాల అసోసియేషన్ల అధ్యక్షులు, మాజీ సైనికులు, వీర నారీమణులు పాల్గొన్నారు.



## 'సుపరిపాలనలో తొలి అడుగు'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం పద మటి పల్లె 186 బూత్‌లో సోమవారం ఇంటింటికి తెలుగుదేశం, సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి. ఈదర తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈదర .మల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రజల ఆశ లకు న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అధి కారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధికి నాంది పలికిన కార్యక్ర మాల అమలుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగ పోగు ఏసు రత్నం, కొప్పుల మల్లయ్య, వందూరి నరేష్, యేసులు, కొప్పుల ఈశ్వర య్య, వినుకొండ గురవయ్య, సింగా దానమయ్య, సింగా కృప, దాని యేల్, మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ కోసమే అక్రమ అరెస్టులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని సమస్యల నుంచి ప్రజల దృష్టిని పక్కదారి మళ్లించేందుకే కూటమి సర్కార్ వైసీపీ నేతల అక్రమ అరెస్టులు చేస్తోందని వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మొహిద్దీన్ విమర్శించారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని ఈ సర్కార్ అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్ట్‌లతో వైసీపీని అడ్డుకోలేరని, ఎన్నికలు ఎపుడొచ్చినా విజయం తమ పార్టీదేనని ఆయన స్పష్టంచేశారు. ఈ అక్రమ అరెస్ట్‌ల పట్ల రాష్ట్ర ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతోవున్నారని, ఎన్నికల సమయంలో జవాబిచ్చేందుకు వారు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులు ఆపి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై, రాష్ట్ర సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ అమలుపై ప్రజలు ప్రశ్నించకూడదని భావించిన కూటమి సర్కార్ వారి దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతల అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు ఎంతో విజ్ఞులని, కూటమి సర్కార్ ఏం చేస్తోందో వారికి తెలుసన్నారు. ఇప్పటికైనా అక్రమ అరెస్టులు ఆపి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి సర్కార్ ముందుకెళ్తే బాగుంటుందని ఆయన హితవు పలికారు.

## కార్యకర్తకు ఎమ్మెల్యే బూచేపల్లి ఘన నివాళి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని రుద్రసముద్రం గ్రామంలో వైయస్ఆర్సిపి నాయకులు చిన్నబాబు ఆదివారం మృతి చెందారు విషయం తెలుసుకున్న దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లావైయస్ఆర్సిపి అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సోమవారం ఉదయం భౌతికాయాన్నికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి నాయకులు నివాళులర్పించారు.

## బిజెపి జిల్లా నూతన కమిటీలో 16 మందికి స్థానం

బాపట్ల మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా నూతన కమిటీని సోమవారం జిల్లా అధ్యక్షులు కొండమూడి బంగారు బాబు ప్రకటించడం జరిగింది. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా మంచెళ్ల లక్ష్మీ సుబ్రహ్మణ్యం (అద్దంకి), ఇనగంటి వెంకటేశ్వర్లు (పర్చూరు) మేడికొండ భరణి రావు (చీరాల )మామిడి రమేష్ కుమార్ (బాపట్ల) కొలగాని సునీత (రేపల్లె), గుంజి ధనలక్ష్మి (అద్దంకి రూరల్) ప్రధాన కార్యదర్శులుగా పరుచూరి శ్రీనివాసరావు (అద్దంకి) కాకర్ల (శ్రీ వెంకటేశ్వరరావు (చీరాల) కొత్రా వెంకట రామకృష్ణ (బాపట్ల) కార్యదర్శులుగా అడపాల లక్ష్మీరాజ్యం (పర్చూరు) ప్రగడా సూర్య కుమారి (చీరాల),అంగడి నాగలక్ష్మి (బాపట్ల), కె.వి శివరామ కోటేశ్వరరావు (రేపల్లె) కోశాధికారిగా బూర్లె రత్తయ్య (బాపట్ల),ఐటీ సెల్ అండ్ ఆఫీస్ ఇంచార్జిగా కే ఫణీంద్ర కుమార్ (అద్దంకి )జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా మోర్ల వెంకటకృష్ణ (ప్రసాద్(రేపల్లె) లను నియమించడం జరిగింది. మొత్తం 16 మందితో ఏర్పడిన ఈ కమిటీ బాధ్యతలు ఇప్పటి నుండి అమలులోకి వస్తాయని జిల్లా అధ్యక్షులు తెలపడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటు అవ్వటానికి జిల్లాలో తోడ్పడిన వివిధ స్థాయి నాయకులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వైద్య సిబ్బంది సేవలు మరువలేనివి





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లుగా, నర్సులుగా, ఏఎన్ఎం లుగా సేవలు అందించిన వైద్య సిబ్బంది అందరి సేవలు మరువలేనివి, ఎనలేనివి అని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు డి.చంద్రశేఖర్, వి.శాంతిలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమా నికి డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో సుమారు ఎనిమిది సంవత్సరాలుగా డాక్టర్ గా సేవలందించిన డాక్టర్ సిహెచ్ చైతన్య దీపక్, నర్సులు, ఏఎన్ఎంలుగా సేవలందించిన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ కలిసి కరోనా లాంటి సమయంలో కూడా ప్రాణాంతకరమైన స్థితిలో ప్రత్యేకమైన సేవలు అందించి మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉత్తమ సేవలందించి ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావడం అనేది సామాన్యమైన విషయం ఏమీ కాదని డాక్టర్ల దగ్గర నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరూ కృషి చేయగలిగితేనే అది సాధ్యమవుతుందని తెలియజేశారు. బదిలీలు అనేవి ప్రభుత్వ ఉద్యోగులకు సహజమేనని అయితే తాము పనిచేసిన ప్రాంతంలో తమకు తాముగా ఆత్మసం తృప్తి కలిగేలా సేవలందించామన్న తృప్తి ఓవైపు సిబ్బందికి, అలాగే సేవలందించారని గుర్తించి మండల నాయకులు ప్రజలు అభినందించి నప్పుడు అందులో పొందే ఆనందం వేరుగా ఉంటుంద న్నారు. ఏదైనా మంచి పేరు రావాలంటే ఒక డాక్టర్ ఒక్కడితో సాధ్యమయ్యే పని కాదని, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌తో పాటు కిందిస్థాయి సిబ్బంది, ప్రతి ఒక్కరూ కలిసి సమన్వయంగా ప్రజలకు సేవలు అందించినప్పుడే ఆ మంచి పేరు రావడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం బదిలీపై వెళ్లిన వచ్చిన డాక్టర్లను సిబ్బందిని ఘనంగా సన్మాని ంచడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ ఆవులయ్య, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టు, సిబ్బంది పాల్గొన్నారు.

# 26న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాలలో శ్రీశైలం రహదారి ప్రభుత్వం ఆసుపత్రికి ఎదురుగా డివైడర్‌పై ఏర్పాటుచేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఈనెల 26వ తేదీన ఆవిష్కరించనున్నట్లు ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. సోమవారం ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమైన స్థానిక టిడిపి నాయకులుకలిసి ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో జరుగునున్న పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు, పెద్ద ఎత్తున జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. దోర్నాల మండల టిడిపి కన్వీనర్ వై. మల్లికార్జున రెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెచ్చ హరి గోపాల్, కొప్పుల సుబ్బారెడ్డి, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ మాబు, న్యాయవాది వల్లభనేని కాశయ్య, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, పసుపు సైన్యం నాయకులు ఈదర మల్లయ్య, చంటి, దేసు నాగేంద్రబాబు, రావికింది నరసింహారావు, జెడి లక్ష్మయ్య, డి.దరగయ్య, తంగిరాల చెన్నారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తోటల పెంపకంపై అవగాహన సదస్సు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: స్థానిక టీ ఎం రావు హైస్కూల్లో ఈరోజు భట్టి ప్రోలు (ఫ్రెండ్స్) అసోసియేషన్,ఈసీ మెం బర్ మాచర్ల వెంకటేశ్వరరావు సౌజన్యం తో జి. కళ్యాణ్ చక్రవర్తి(హార్టికల్చర్ ఆఫీసర్), కారంకి లక్ష్మీ ప్రసన్న(ఏఈఓ. అగ్రికల్చర్ శాఖ వారి సహకారంతో బడి పిల్లలకు పెరటి తోటలు ఎలా పెంచాలి,అనే విషయంలో అవగాహన కల్పించారు. ఏ ఈ ఓ లక్ష్మీ ప్రసన్న గారు పెరటి మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకత గురించి వివరిస్తూ,పిల్లలు బోన్ సాయి (మరుగుజ్జు జాతి)మొక్కల గురించి తెలుసుకోవాలని,అవి గాలిలోని ఉష్ణోగ్రతలను బట్టి ఉంటాయని, వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలని,బోన్సాయ్ మొక్కల ప్రాముఖ్య తను గురించి తెలిపారు. ఏ ఈ ఓ లక్ష్మి ప్రసన్న గారు పిల్లలు అడిగిన అంటుకట్టుట, పాదు చేయు సమయంలో పాటించవలసిన పద్ధతులు మరియు అనేక ప్రశ్నలకు పిల్లలకు అర్థమయ్యే లా వివరించి చెప్పారు.పాఠశాల కరస్పాండెంట్ గారు పాఠశాలలో ఉన్న హాస్టల్ విద్యార్థులు స్వయంగా పెంచుకోవడానికి కొంత స్థలాన్ని కేటాయించారు.ఆ స్థలంలో ఆకుకూ రలు,కాయ గూరలు పెంచడానికి అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచారు పెంచడా నికి అవసరమైన శిక్షణను పిల్లలకు ఇవ్వడానికి హార్టికల్చర్ శాఖ, వ్యవసాయ శాఖ వారు ముం దుకు వచ్చారు. తదుపరి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అందరికీ నానబెట్టిన చెనక్కాయ పప్పు మరియు బెల్లం పౌష్టికాహారంగా అందజే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రామకోటేశ్వరరావు,మాస్టర్ ఉమామహే శ్వరరావు,పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయు లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా కోటిరెడ్డి నియామకం



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా సంతమాతలపాడు కేంద్రానికి చెందిన మండల బిజెపి మాజీ అధ్యక్షులు దుంపా కోటిరెడ్డిని ఈ మేరకు సోమవారం జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు నియమిస్తూ లిఖితపూర్వక ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లాకి వివిధ మండలాల నుండి 22 మందిని బిజెపి ఎగ్జిక్యూటివ్ మెం బర్లుగా జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసరావు నియామక ఉత్తర్వు లు జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కోటిరెడ్డి నియామకం పట్ల పలువురు బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.




## 3న ఎపిటిఎఫ్ సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆగస్టు మూడవతేదీ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కౌన్సిల్ సమావేశం సిఎస్ పురం వి.ఆర్.నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండలంలోని ఉపాధ్యా యులు, ఎపిటిఎఫ్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక మెయిన్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎపిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 3వ తేదీ ఆదివారం ఉదయం మండల నూతన కౌన్సిల్ సమావేశం నిర్వహించి గత రెండు సంవత్సరాలకు సంబం ధించి నివేదిక చర్చ ఉంటున్నట్లు మండలశాఖ నూతన కమిటీ ఎన్నిక అదేవిధంగా విద్యారంగంలో జరుగుతున్న మార్పులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు సమావేశానికి ఎపిటిఎఫ్ రాష్ట్ర,జిల్లా నాయకులు హాజర వుతారని మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె.యస్. ఆనంద్ బాబు, షేక్ నాయబ్ రసూల్(జిల్లాకార్యదర్శి), జి.రామకృష్ణ, శ్రీహరి, చంద్రశేఖర్, సుబ్బారాయుడు, వై.శ్రీనివాసులు, బి.రవీంద్ర, సతీష్, వహీద్, యన్.గాంధీ, డి.శ్రీనివాసులు, యన్.వి.నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పి4సర్వే వేగవంతం చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పేదరిక నిర్మూలనకు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పి4సర్వేను సచివాలయ సిబ్బంది పంచాయతీలో కేటాయించిన క్లస్టర్ పరిధిలో వేగవంతం చేయాలని ఎంపిడిఒ బ్రహ్మయ్య సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని కోవిలంపాడు సచివాలయం సందర్శించి పి4సర్వే వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సిబ్బందికి కేటాయించిన ప్రతిఇంటికి వెళ్ళి పి4సర్వే వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని బాధ్యతగా విధులు నిర్వహించాలని ఎంపిడిఒ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి సురేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఎస్సీ-2 హాస్టళ్లను కనిగిరిలోనే కొనసాగించాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయినా కనిగిరి పట్టణంలో ఎస్సీ-2 హాస్టల్‌ను తీసివేస్తే ఉపేక్షించేది లేదని దళిత ప్రజా సంఘాలు సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. నిరసన కార్యక్రమం దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురవయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కటికల వెంకటరత్నం, మాజీ బిటిఏ నాయకులు శివ కాశయ్య, చీమలదిన్నె వెంగయ్య, ప్రముఖ న్యాయవాది చింతగుంట్ల కిషోర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దళితులు 60 వేల కుటుంబాలు నివసిస్తున్నందున విద్యార్థులు చదువుకునేందుకు కనిగిరి కి వస్తూ ఉంటారని ఇక్కడ వారికి వసతి కల్పించేందుకు గత ప్రభుత్వాలు 1970 సంవత్సరంలో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కనిగిరి పట్టణంలో రెండు హాస్టలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదట ఎస్సీ -1, ఎస్సీ -2గా ఉండేవని ఎస్సీ వన్ హాస్టల్లో ఒకటి నుండి ఐదో తరగతి వరకు రెండో హాస్టల్ ఎస్సీ-2 నందు ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుకుండేవారిని తెలిపారు.ఎస్సీ వన్ హాస్టల్లో గతంలో కనిగిరి నుండి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న కంచర్ల వారి పల్లి హైస్కూల్ కు తరలించారని ఇక ఒకే ఒక హాస్టల్ ఎస్సీ 2 కనిగిరిలో ఉందని దీనిని పందువ నాగులవరం తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. హాస్టల్‌ని తరలించడం విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీసీ నాయకులు విజయరామరాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కాజా, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, పందిటి కొండ చిన్నయ్య,దమ్ము శ్రీను,దద్దాల రాములు, పలుకూరి భాస్కర్, తాతపూడి నాని, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి అధ్యక్షులు స్వర్ణ యానాది, గంజి రవీంద్ర రెడ్డి, పెద్ద బాలయ్య, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, జొన్నలగడ్డ ధర్మేంద్ర, వెంకటేశ్వర్లు, నేలపాటి చిట్టిబాబు, పోస్ట్ కొండయ్య, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, ముస్లిం, మైనార్టీ సంఘాలు పాల్గొని నిరసన తెలియజేశారు.



## ట్రాక్టర్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొల్లూరు గ్రామానికి చెందిన సానా కొండయ్య కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఈ నెల 11వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో తన ట్రాక్టర్ను కొల్లూరు నుండి తెనాలి వెళ్లే రోడ్ లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద పార్క్ చేసి ఫిర్యాదుదారుడు అరుణాచలం వెళ్లి వచ్చి ఈ నెల 15వ తేదీ ఉదయం 6 గంటలకు వచ్చి చూసుకోగా తన యొక్క ట్రాక్టర్ కనిపించకపోవడంతో చుట్టుప్రక్కల వెతికిన ఎలాంటి ఆచూకు దొరకపోవడంతో ఫిర్యాదు దారుడు కొల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి అనుమానితుని ఫిర్యాదు ఇవ్వడం జరిగినది, ఫిర్యాదు దారుడు ఇచ్చిన రిపోర్టుపై కొల్లూరు ఎస్సై జానకి అమరవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది పై అధికారుల ఆదేశాల మేరకు కొల్లూరు ఎస్సై తన సిబ్బందితో గుంటూరు పట్టాభిపురం ఫ్లైఓవర్ వద్ద ముద్దాయి గోడల గోపీచంద్ అరెస్టు చేసి విచారించగా సదరు ముద్దాయి కొల్లూరు గ్రామానికి చెందిన తేలింది కుటుంబ పరిస్థితుల వలన కూలి పనులు మరియు ట్రాక్టర్ డ్రైవర్ గా వెళ్తూ ఉండేవారు ఆ క్రమంలో చెడు వ్యసనాలకు అలవాటు పడి సుమారు రెండు సంవత్సరాలు క్రితం గుంటూరు చుట్టు గుంట క్యాటరింగ్ పనులకు వెళ్తూ గుంటూరులో ఉంటున్నాడు, ఈనెల 11వ తేదీ రాత్రి కొల్లూరు వచ్చి తిరిగి గుంటూరు వెళ్లే క్రమంలో ఏదైనా ట్రాక్టర్ దొంగతనం చేద్దామని అనుకుని ట్రాక్టర్ను దొంగలించడం జరిగింది దొంగిలించిన ట్రాక్టర్ ను గుంటూరు ఫ్లైఓవర్ వద్ద పొదలో దాచి పెట్టనని ముద్దాయి ఒప్పుకోనడంతో ముద్దాయి పై కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ నిమిత్తము తెనాలి కోర్టు ముందు ఆధారపరచడం జరిగింది.

## ర్యాగింగ్, గంజాయి చట్టాలపై అవగాహన




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు డొంక వద్దగల ఐఐటి కళాశాల రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నందు ప్రకాశం జిల్లా ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు, ఒంగోలు ఏఎస్పి రాయపాటి శ్రీనివాసరావు ఉత్తర్వుల మేరకు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఒంగోలు రూరల్ సర్కిల్ సీఐ ఎన్.శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో సోమవారం కళాశాల విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు రూరల్ సర్కిల్ సిఐ శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కాలేజీ నందు కొంతమంది విద్యార్థులు మధ్య జరిగిన ఘర్షణ విషయమై విచారించి, సంబంధిత విద్యార్థులకు చట్టాల మీద అవగాహన కల్పించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. అదేవిధంగా దాదాపు 300 మంది విద్యార్థులకు డ్రగ్స్ వాడటం వల్ల ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో వివరిస్తూ ఎన్డిపిఎస్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సంతనూతలపాడు ఎస్సై వి.అజయ్ బాబు, కళాశాల ఏవో, వార్డెన్లు, టీచింగ్ స్టాఫ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


## క్లబ్ వెనుక భాగం రహదారిలో ఆక్రమణలు తొలగింపు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తీగలగొంది నుండి కాస్మోపాలిటిన్ క్లబ్ వెనుక భాగం రహదారి ఆక్రమణలు తొలగింపుకు మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి సువర్ణకుమార్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకారం చుట్టారు .గత 40 సంవత్సరాలుగా ఉన్న రహదారిని పలువురు ఆక్రమించి ప్రహరీ గోడలు కట్టగా పలువురు దుకాణాలు ,గృహాలకు ఆక్రమణలు చేపట్టారు. ప్రజలు రాకపోకలు లేకుండా రహదారిని ఆక్రమించి కట్టడాలు నిర్మించారని ఆక్రమణలు తొలగించాలని నరసారెడ్డి అనే వ్యక్తి లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ,ఆర్డీఓ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ నేతృత్వంలో టౌన్ ప్లానింగ్ అధికారి సువర్ణకుమార్ జేసిబి సహాయ ంతో క్లబ్ కాంపౌండ్ రహదారి ఆక్రమణలు తొలగిస్తుండగా నోటీసులు, మార్కింగ్ ఇవ్వకుండా అడావుడిగా తొలగించడం ఏమిటని కాస్మోపాలిటిన్ అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ టౌన్ ప్లానింగ్ అధికారిని ప్రశ్నించారు .తమ దృష్టికి తీసుకువస్తే తామే క్లబ్ గోడ తొలగించేవాళ్ళం కదా ఇంత హంగామా దేనికి రహదారి ఉంటే ఎవ్వరూ అడ్డుకోరు కదా అన్నారు .ఆక్రమణదారులు అందరికి నోటీసులు ఇవ్వడం జరిగిందని ముందుగా కాంపౌండ్ వాల్స్ ,జంగిల్ క్లియరెన్స్ చేపడుతున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారి వారికి సర్ది చెప్పి ఆక్రమణలు తొలగింపు చేపట్టారు. రహదారి ఆక్రమణలు తొలగింపును కమీషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి సందర్శించి పలు సూచనలు చేశారు.

## ఉద్యాన శాఖ కనిపించదు

- పామూరు రైతులకు సాంకేతిక సహాయం లేక సతిమాల
- బోర్లపై బత్తాయి సాగు చేసిన రైతులు
- తోటల వద్దకు రాని శాఖ అధికారి
- సమస్యలు చెప్పుకోవాలన్నా అధికారులు గల్లంతు
- జిల్లా స్థాయిలోనూ స్పందన లేదు
- ప్రభుత్వం స్పందించకపోతే నష్టం తప్పదు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలో బోర్ల ఆధారంగా బత్తాయి తోటలు సాగు చేసిన రైతులు అధికారుల గైర్హాజరీతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. తోటల నిర్వహణకు అవసరమైన సలహాలు, పరిశీలన, మందుల సూచనలు ఇవ్వాల్సిన ఉద్యాన శాఖ అధికారులు మౌనంగా ఉండటం పట్ల మండల వ్యాప్తంగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తోటలను ప్రారంభించి సాగుచేస్తున్న ఇప్పటివరకు ఒక్క ఉద్యాన శాఖ అధికారి కూడా తోటల వద్దకు రాలేదని రైతులు చెబుతున్నారు. తోటల పరిస్థితి చూడకుంటే మా సమస్యలేంటో ఎవరికీ ఎలా తెలుస్తుంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున బోర్ల కింద సాగు చేసిన తోటలు నమ్ముకుని రైతులు పెట్టుబడులు చేశారు. అయితే ఇప్పుడు సాంకేతిక సహాయం లేక తల పట్టుకుంటున్న స్థితి ఏర్పడింది. మండల స్థాయి అధికారులు కనబడకపోవడంతో పాటు జిల్లా స్థాయిలోనూ స్పందన లేకపోవడం పట్ల రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తోటలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించకపోతే నష్టం తప్పదని రైతులు హెచ్చరిస్తున్నారు. తక్షణంగా ఉద్యాన శాఖను చైతన్యవంతం చేసి మండలానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: కాలుష్య కోరల్లో చిక్కుకున్న సమాజాన్ని రక్షించుకోవాలంటే మొక్కలే పెంపకమే శరణ్యమని అమ్మకు గుర్తుగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలనే డిప్యూటీ సియం పవన్ కల్యాణ్ పిలుపు మేరకు సోమవారం మండలంలో జనసేన మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు అధ్వర్యంలో కోటి మొక్కలు నాటే లక్ష్యంగా చేస్తున్న కార్యక్రమంలో బాగంగా మండల పరిషత్ కార్యాలయం అవరణలో మండల ఎంపిడిఓ విజయ, తహాశీల్దార్ జె.ప్రభాకరరావు,ఎపిఒ లక్ష్మీ జనసైనికులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, తహాశీల్దార్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రకృతి సమన్వయం కూడా మొక్కలా పెంపకం పైనే ఆధారపడి ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సందు శ్రీనివాసరావు, చెరుకూరి లక్ష్మణరావు, బొప్పన శ్రీనివాసరావు, బొప్పన సాయి, అంజి, దొడ్డి పవన్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎఫ్ యాప్ రద్దు చేయాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలవపాడు అంగన్వాడి వర్కర్స్,హెల్పర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిడిపిఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా జరిగింది.సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జివిబి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి, 42 రోజుల సమ్మె శిబిరంలో వాగ్దానం చేశారని,అధికారంలోకి వచ్చిన తర్వాత అంగ న్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోగా వీరిపై పని భారం మోపి అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని నాయకులు అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, అంగన్వాడి వర్కర్లు హెల్పర్లకు, ఎస్ఆర్ఎఫ్ యాప్‌లు పెట్టడం ద్వారా విపరీతమైన పనిభారం పెరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సరిగ్గా పనిచేయడం లేదని, ఎలా పని చేయాలని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్న,ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదని, వెంటనే అన్ని యాప్లు రద్దుచేసి ఒకే యాప్ కింద తీసుకురావాలని వాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిడిపిఓ మాధవి లతకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై విద్యార్థినిలకు అవగాహన



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కస్తూరిభా కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ సుమంజిలి అధ్యక్షతన మండల ఎస్సై రమేష్ పర్యవేక్షణలో శక్తి యాప్ పై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చీరాల పట్టణ ఎస్సై హరిబాబు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ శక్తి యాప్ ద్వారా ఆపదలో ఉన్న విద్యార్థులు మహిళలు యువతులు పోలీసుల సహాయం పొంది ఆపదనుండి బయట పడవచ్చు అని ఆయన వారికి సూచించారు. చుట్టుపక్కల వారికి కూడా తెలియజేసి వారిని కూడా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. యాప్‌ను వినియోగించి ఎప్పుడు సహాయం కావాలన్నా సమయంతో సంబంధం లేకుండా సహాయం అందుతుందన్నారు. అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఆటో, బస్సులల్లో ప్రయాణం చేసే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు మరి ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణం చేయవాల్సిన సందర్భం వస్తే ఏవిధంగా ఉండాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల, చిన్నగంజాం పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# నేరాల నియంత్రణలో డ్రోన్లతో డేగకన్ను

## డ్రోన్ కెమెరాను అందించిన మాకినేని రమణయ్య, నరసింహారావు

## అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

పొదిలి, మేజర్‌న్యూస్: నేర నియంత్రణలో డ్రోన్లతో డేగ కన్ను ఏర్పాటుచేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీఆర్ దామోదర్ అన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా కోసం నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారి పాలెం గ్రామానికి చెందిన మాకినేని వెంకట రమణయ్య, దంటు నరసింహారావులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కు అత్యాధునిక డ్రోన్ కెమెరాను అందచేసినారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను పొదిలి పోలీస్ స్టేషన్ ఎస్సై వేమన అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ, నేటి కాలంలో శాంతి భద్రతల పరిరక్షణలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు




విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా, ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు, విఐపీ బందోబస్తు నిర్వహణలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు, అలాగే సుదూర ప్రాంతాల్లో ఉన్న అనుమానితుల కదలికలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, నేరాల కట్టడిలో డ్రోన్లు పోలీసులకు డేగ కన్ను లాగా ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్సై వేమన సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టించిన టిడిపి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందించి చరిత్ర సృష్టించిందని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను అన్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమమును నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఏడాది కూటమి పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు సమస్యలు తెలుసుకుని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు కంది విత్తనాల పంపిణీ



దర్శి, మేజర్‌న్యూస్: రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేసి కందిపంటలో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యల గురించి కెవికే కోఆర్డినేటర్ రమేష్ బాబు రైతులకు వివరించారు. పెద్ద ఉల్లగళ్ళు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ కందిపంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అదేవిధంగా కెవికె శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ కంది పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు గురించి పూర్తిగా వివరించారు. మండల వ్యవసాయ అధికారి తిరుమల రావు వ్యవసాయ పథకాల గురించి వివరించారు. అనంతరం రైతులకు కంది విత్తనాలు, పురుగుమందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు కాంతి రత్న ఆంజనేయులు పెద ఉల్లగళ్ళు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 68 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం కల్పించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా వచ్చి తమ ఫిర్యాదుదారులను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. పిర్యాదుదారులతో ఎస్పీ పోలీస్ అధికారులు ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌ను కలసిన జనసేన నేతలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మున్సిపల్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన మించాల సాంబశివరావును చీరాల నియోజకవర్గ జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీరాలలో ఉన్న అపరిష్కృత సమస్యలను అలాగే మున్సిపాలిటీ పారిశుద్ధ్యం, ఇతర సమస్యలపై దృష్టి పెట్ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నాయకత్వంలో చీరాల మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. చైర్మన్‌ని కలిసిన వారిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ నాయకులు అనుమకొండ కిషోర్, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పాలవలస శ్రీనివాస్, ఆంధ్ర జోనల్ కమిటీ మెంబర్ తోట రాజ్‌కుమార్, జనసేన పార్టీ నాయకులు లక్కాకుల నాగేశ్వరరావు, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి, ఎం.వీరమ్మ, అరుణ జ్యోతి, లీలా కుమారి, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో రాణించాలంటే టిడిపితోనే సాధ్యం: ఎన్టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటా గుండ్ల పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత రాజకీయంగా వెదగాలంటే ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమవుతుందని అన్న ఎన్టీఆర్ టిడిపి పార్టీని స్థాపించినప్పుడు ఎక్కువ మంది యువతను రాజకీయాల్లోకి తీసుకొచ్చి సామాన్య ప్రజలకు సైతం రాజకీయాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఉన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని కూటగుండ్ల పంచాయతీలో గల నరవ గోపాలపురం గ్రామంలో కూట గుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ప్రారంభించడం జరిగినది, నరవ గోపాలపురం గ్రామంలో గత సంవత్సరంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి వారి సమస్యలు తెలుసుకొని ఈ యాప్‌లో ఫోటోలు అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్యామల పుల్లారెడ్డి బూత్ కన్వీనర్ దేవి రెడ్డి తిరుపతిరెడ్డి వేసపోగు ప్రతాపు, దేవి రెడ్డి కొండారెడ్డి, దేవిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, దేవి రెడ్డి కోటిరెడ్డి, కట్ట రాంబాబు,మండల తెలుగుదేశం నాయకులు కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, నరవ, గోపాలపురం గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు, మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఏపీ అంగన్వాడి వర్కర్స్ వెలిగండ్ల ప్రాజెక్టు యూనియన్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ లక్ష్యం పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆహారం, ఆరోగ్యం, విద్య అందించాలి .కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్ తీసుకొచ్చి లబ్ధిదారులను అంగన్వాడి సెంటర్‌కు దూరం చేసే విధానాలు అమలు చేస్తున్నారని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాలో ప్లే కార్డ్స్‌తో నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు వై.రాధమ్మ, ప్రాజెక్టు యూనియన్ కార్యదర్శి ముక్కు మహాలక్ష్మిలు మాట్లాడుతూ లబ్ధిదారులకు గతంలో వలె సంతకం పెట్టించుకుని సరుకులు ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని, అంగన్వాడీలకు, గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి మాకు న్యాయం చేయాలని వారు అన్నారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎస్.కె రసూల్, సిబ్బంది సామేలు, చాందినికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లిదండ్రులు జి.హేమేలమ్మ, కే.సంధ్య, జె.సాలమ్మ, కె.శోభ, పి.ఓబులమ్మ, బి.విజయ కుమారి, పి.నాగజ్యోతి, అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సరళా రెడ్డి, రఫీయా, పెద్దక్క, వెంకట శ్రీలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో ఉన్నత స్థానానికి ఎదగాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: హైదరాబాద్ హెల్పింగ్ సోసైటీ పౌండషన్ వారి ఆర్థిక సహకారంతో మార్పు సేవా సంస్థ ఆధ్వర్యంలో చీరాల మండలం ప్రాదిమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి కార్యక్రమం జరిగింది. హెల్పింగ్ సంస్థ ప్రతినిధి టి.సుషీల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలు కూడ చాలా అవసరం అని, ప్రభుత్వ పాఠశాలకు మరియు విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్నాయి అని తెలిపారు. డా.లక్ష్మి సిందూరి మాట్లాడుతూ విద్యార్థులకు పరిసరాలు, పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియచేశారు. రెవరెండ్ ఫాదర్ లాజర్ మాట్లాడుతూ మీరు బాగా చదువుకోగలిగితే భవిష్యత్తు లో మంచి ఉన్నత స్థాయికి వెళ్ళవచ్చు అని తెలియచేశారు. అనంతరం మార్పు సంస్థ సెక్రటరీ మార్పు గ్రెగోరి మార్పు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ నందు ఉచిత శిక్షణ, ఇంగ్లీష్ కోచింగ్‌ను చీరాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. స్కూల్ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.యశోద, ఉపాధ్యాయులు డి.సుకన్య, ఎన్.శ్రీదేవి, కె.చిరంజీవి, హెల్పింగ్ సంస్థ ప్రతినిధులు పి.సుధీర్ మార్పుఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూర్పు కొప్పెరపాడు లో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

పంగులూరు, మేజర్‌న్యూస్: రైతులకు ఇబ్బంది లేకుండా గ్రేడ్ ప్రకారం పొగాకు కొనుగోలు జరపాలని మండల తహసిల్దార్ పి సింగారావు అన్నారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ సింగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సింగారావు మాట్లాడుతూ పంగులూరు మార్కెట్ యార్డ్ గూడెంలో పొగాకుతో నిండిపోవడంతో, ప్రత్యామ్నయంగా కొప్పెరపాడు సొసైటీ గూడెంలలో పొగాకు కొనుగోలు చేస్తున్నామన్నారు. 700 బేళ్లు కెపాసిటీ తో పొగాకు నిల్వ సామర్థ్యం ఉంది అన్నారు. అనంతరం పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసి అవసరమయిన వారికి మందులు పంపిణీ చేసి వారికి ఆరోగ్య విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఎం ఎల్ హెచ్ పి సుప్రజ, ఎం ఏ శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎంలు కె విజయ,ఎన్ రాణి, లక్ష్మీ, ఆశాలు పాల్గొన్నారు.